తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
21-04-2026
మంగళవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 81
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

- ఎమ్మెల్యే జీఎంఆర్
- తాగునీరు, విద్యుత్, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి
- గడ్డపోతారం పరిధిలో నూతన ఎస్టీపి ప్రతిపాదన

6



**రామచంద్రపురం, ఏప్రిల్ 20 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

---

దక్షిణ కొరియా ద్వైపాక్షిక

## సంబంధాలు బలోపేతం

- అధ్యక్షుడు లీ జె మ్యూంగ్‌తో మోడీ



4

## ఇరాన్- అమెరికా శాంతి చర్చల్లో ప్రతిష్టంభన

- చర్చలకు రావడం లేదని తేల్చిన ఇరాన్



4

## జమ్ము కాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

బస్సు బోల్తాపడి 15మంది మృతి



4

---



స్వలాభం కోసమే ప్రాణహిత పేరు, డిజైన్ మార్పు

ప్రాజెక్టుకు మరమ్మతులు చేసి పంటలకు నీరందిస్తాం

సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటన

కాళేశ్వర ముక్తేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

ఆలయ దర్శనం తర్వాత మేడగడ్డ బ్యారేజీ పరిశీలన

**కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం**

- కాళేశ్వరం విస్తరణకు రేవంత్ శంకుస్థాపన
- రూ.198 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం

3

# కాళేశ్వరం ప్రాజెక్టు దోషులను వదలం

**జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 20 (సిరి న్యూస్):**

కాళేశ్వరం ప్రాజెక్టు దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలతో ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయాలని 1975లో జలగం వెంగళరావు ఆనాటి మహారాష్ట్ర సీఎంతో ఒప్పందం చేసుకున్నారని, తర్వాత వైఎస్ హయాంలో 2009లో రూ.38,063 కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును మొదలుపెట్టారని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు పరిశీలనకు వెళ్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రాణహిత చేవెళ్ల

మిగతా 3వ పేజీలో..



# మళ్లీ తెలంగాణ నాటి ఉద్యమ పరిస్థితులు

- పునర్నిర్మాణ మహాయజ్ఞంలో భాగస్వాములు అవుదాం
- అన్నింటా దరిద్రం తాండవిస్తోంది
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ మోసం
- ప్రాజెక్టులను పడావు పెట్టారు..కరెంట్‌కు ఎగనామం పెట్టారు
- భూకబ్జాలు..అవినీతి తాండవిస్తోంది
- జగిత్యాల సభలో కెసిఆర్ విమర్శలు

2

### అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం

- తొలి సంతకం దానిపైనే పెడతాం
- పంచాయతీలను నాశనం పట్టించారరు
- జగిత్యాల సభలో కెసిఆర్ ఘాటు విమర్శలు

2

### పార్టీ ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డి

జగిత్యాల సభ వేదికగా కెసిఆర్ ప్రకటన

అన్నదమ్ముల్లా కలసి పనిచేస్తామని వెల్లడి

2

---



## బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి ఒక్క రోజు వీఐపినే

హరీష్ రావు దిల్లీ పర్యటనపై అనుమానాలు

ఎంపీ చామల కిరణ్ రెడ్డి వ్యాఖ్య

2

ఇచట ఆటస్థలాలు

## అద్దెకివ్వబడును!

- మహానగరంలో కాలనీ అసోసియేషన్ల దందా
- పిల్లల ఆటలు బంద్.. ప్రైవేట్ వ్యాపారాలకు గ్రాండ్ వెల్కమ్
- పార్కు ముందర పార్కింగ్ మాయం
- డబ్బాల ఏర్పాటుతో రోడ్లపైనే వాహనాలు
- ప్రశ్నిస్తే మా ఇష్టం అంటూ సమాధానం..
- కళ్లముందే పార్కుల కబ్జా..



**తెలంగాణ బ్యూరో (సిరి న్యూస్):**

నగర జీవనంలో కాస్త ప్రశాంతత కోసం, పిల్లల ఆటపాటల కోసం కేటాయించిన పార్కులు ఇప్పుడు అద్దె కొంపలుగా మారుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి వెంచర్‌లో రహదారులు, ఆటస్థలాల కోసం కొంత భూమిని కేటాయించాల్సి ఉంటుంది. అలా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

మిగతా 3వ పేజీలో..

కావాలనే రేవంత్

## సభకు పోటీ

- జగిత్యాలలో కేసీఆర్ సభపై మండిపడ్డ పీసీసీ చీఫ్

3





3

## రూ.28కోట్లు అప్పు చేసిన గుండె ఆగింది!

- గుండెలు బాదుకుంటున్న అప్పు ఇచ్చినోళ్లు
- అధిక మొత్తంలో వడ్డీ ఇస్తానని డబ్బు వసూలు
- గుండెపోటుతో శేఖర్ హఠాన్మరణం
- మృతుని ఇంటి వద్ద ఆందోళనకు దిగిన బాధితులు
- నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో ఘటన

## మహిళా లోకానికి కేసీఆర్ క్షమాపణ చెప్పాలి



- మహాలక్ష్మి పథకాన్నిరద్దు చేసే దమ్ముందా?
- ఉచిత ప్రయాణంపై కేసీఆర్ వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఖండన

**జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 20 :**

ఫ్రీ బస్ పథకాన్ని పనికిమాలినదిగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివర్ణించడం

మిగతా 3వ పేజీలో..

## 30 వరకు అజారుద్దీన్ మంత్రి పదవి



3

- ఈలోగా ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదించాలి
- సీఎం వినతితో గవర్నర్ ఆమోదిస్తారా అన్న ఉత్కంఠ



3

## పరీక్షల వేళ కట్టుదిట్టమైన భద్రత

సైబరాబాద్ సీపీ రమేశ్ ఉత్తర్వులు





# మళ్లీ తెలంగాణ నాటి ఉద్యమ పరిస్థితులు

- పునర్నిర్మాణ మహాయజ్ఞంలో భాగస్వాములు అవుదాం
- అన్నింటా దరిద్రం తాండవిస్తోంది
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ మోసం
- రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మొదలుకుని అందరికీ దగా
- యూరియా కోసం మళ్లీ క్యూలు కట్టాల్సిన దుస్థితి
- రెండేళ్లయినా ఒక్క నిర్మాణాత్మక పనిలేదు
- ప్రాజెక్టులను పడావు పెట్టారు.. కరెంట్‌కు ఎగనామం పెట్టారు
- భూకబ్జాలు..అవినీతి తాండవిస్తోంది
- జగిత్యాల సభలో కెసిఆర్ విమర్శలు



**జగిత్యాల,ఏప్రిల20) (సిరి న్యూస్):**

తెలంగాణ ఉద్యమం నాటి పరిస్థితులు మళ్లీ దాపురించాయని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలన్నీ చుట్టుముట్టాయని మాజీ సీఎం, బీఆరఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. తెలంగాణ పునర్నిర్మాణ మహాయజ్ఞంలో అందరూ కలసి రావాలని పిలుపుపిచ్చారు. ఏ వర్గం కూడా ఇప్పుడు సంతోషంగా లేరని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హావి□లతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మొదలుకుని అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రాజెక్టులను పడావు పెట్టారని అన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆరఎస్‌లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చేరారని తెలిపారు. 45 ఏళ్ల నుంచి జీవన్‌రెడ్డితో తమకు స్నేహం ఉందని ప్రస్తావించారు. సోమవారం జగిత్యాలలో కేసీఆర్ పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్ష్యంలో జీవన్‌రెడ్డి బీఆరఎస్‌లో చేరారు. ఈ సందర్బంగా కేసీఆర్ ప్రసంగించారు. రెండేళ్లలో ఒక్క నిర్మాణాత్మక పని కూడా కాంగ్రెస్ చేపట్టలేదన్నారు. ఉద్యమనాటి పరిస్థితులు మళ్లీ దాపరించాయని, ఎరువుల బస్తాలకు మళ్లీ క్యూలో చెప్పులు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కరెంట్ ఆగం అయ్యిందని, మిషన్ బగీరథ మూలన పడిందన్నారు. పెట్టిన ఇల్లులాగా ఉన్న తెలంగాణను అప్పగిస్తే `తే సర్వనాశనం చేశారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేరు ఎక్కడా ఎత్తకుండా కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు. తెలంగాణ రాకముందు ఈ ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఉండేవని కెసిఆర్ వ్యాఖ్యానించారు. గతంలో తెలంగాణ పదం పలకడానికే భయపడే రోజులు ఉండేవని పేర్కొన్నారు. భిన్న రాజకీయ పార్టీల వల్లే జీవన్‌రెడ్డి, తాము వేర్వేరుగా పనిచేశామని అన్నారు. జీవన్‌రెడ్డి గుండెధైర్యంతో నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.జీవన్‌రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని వెల్లడించారు. ఆయన ప్రజాజీవితం ఎంతో మందికి ఆదర్శమని ప్రశంసించారు. జీవన్‌రెడ్డి చేరికతో బీఆరఎస్‌కు ఊపు వస్తోందన్నారు. జీవన్‌రెడ్డితో కలిసి అన్నదమ్ముల్లా పనిచేస్తామని వివరించారు. బీఆరఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్‌రెడ్డికి తక్షణ బాధ్యతలు ఇస్తామని స్పష్టం చేశారు. కరీంనగరే కాదని.. చుట్టుపక్కల జిల్లాల్లోనూ జీవన్‌రెడ్డి పనిచేయాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆరఎస్ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవన్‌రెడ్డి కీలక బాధ్యతల్లో ఉంటారని పేర్కొన్నారు. తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. మన నీళ్లు, వనరులను దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. కొన్ని పార్టీల తీరుతో ఆవేశం, దు:ఖం వచ్చేదని చెప్పుకొచ్చారు. పాలమూరు లాంటి జిల్లాల్లో 90 శాతం వలసలే ఉన్నాయని ప్రస్తావించారు. గంజి కేంద్రాలు పెట్టిన అధ్వాన స్థితికి తెలంగాణను చేర్చారని తెలిపారు. కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. దారుణ పరిస్థితులు ఉండేవని అన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. కరెంట్ ఛార్జీలపై నిరసన తెలిపితే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారని విమర్శించారు. బషీర్‌బాగ్ ఘటనతోనే తెలంగాణ జెండా పట్టుకుని ఉద్యమం చేశానని ప్రస్తావించారు. బక్కపలచనోడు, ఇతనితో ఏమవుతుందని హేళన చేశారని గుర్తుచేశారు. మొక్కవోని దీక్షతో తెలంగాణ మొత్తం తిరిగి ఉద్యమించానని ఉద్ఘాటించారు. మాజీ సీఎం రోశయ్య 14ఈ జీవో తెస్తే ఉద్యోగ గర్జన చేపట్టామని ప్రస్తావించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ దీక్ష చేపట్టానని తెలిపారు. తన దీక్షతో పార్లమెంట్ అల్లకల్లోలమైందని అన్నారు. మాజీ కేంద్ర మంత్రి చిదంబరం వచ్చి తెలంగాణ ఇస్తామని ప్రకటన చేశారని తెలిపారు. ఆంధ్రోళ్ల ఒత్తిడితో మళ్లీ అడ్డంపడితే పోరాడామని చెప్పుకొచ్చారు. తెలంగాణ వచ్చాక అందరినీ కలుపుకుని ప్రణాళికతో ముందుకెళ్లామని అన్నారు. కాకతీయ రాజుల పేరుతో చెరువులు బాగుచేసుకున్నామని తెలిపారు. పదేళ్లలో ఎన్ని చేశామో వి□రే చూశారని ప్రస్తావించారు. మిషన్ భగీరథ పూర్తి కాకపోతే ఓట్లు వేయొద్దని అసెంబ్లీలోనే చెప్పానని అన్నారు. ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పూర్తిచేసి మంచినీళ్లు ఇచ్చామని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మిషన్ భగీరథకు ఏం రోగం పుట్టింది? అని ప్రశ్నించారు. ఇప్పుడు మిషన్ భగీరథ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ చావాలి అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని అన్నారు. తాను విమర్శించే వారు వెయ్యి జన్మలెత్తినా తాను చావనని తెలిపారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా అని ఎద్దేవా చేశారు. చావాలంటూ మీరు శాపాలు పెడితే తాను చస్తానా? అని ప్రశ్నించారు. చివరి శ్వాస ఉన్నంతవరకు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో కరెంట్ వస్తోందా? అని ప్రశ్నించారు. పంటపొలాలు ఎండిపోయి ప్రజలు ఏడుస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేటప్పుడు ఉల్టా పల్టా కావొద్దని అప్పుడే చెప్పానని ప్రస్తావించారు. వీళ్లు రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని చెప్పానని అన్నారు. ఒక్కసారే వెయ్యాల్సిన రైతుబంధును ఒక్కో ఎకరానికి ఒకసారి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో మేం ఒకేసారి రైతుబంధు వేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. వీళ్లు నోటికొచ్చిన మాటలు.. ఇష్టమొచ్చిన కథలు చెప్పారని అన్నారు. వీళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని.. ఇప్పుడు గోస పడుతున్నారని చెప్పారు. 1.7 శాతం ఓట్ల తేడాతోనే మనం ఓడిపోయామని ప్రస్తావించారు. మనవాళ్లు అటూ ఇటూ దూకినా తాను ఎక్కడా మాట్లాడలేదని అన్నారు. తాము రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చామని పేర్కొన్నారు. తమ హయాంలో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3 కోట్లు ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు అమ్మేవాళ్లు ఉన్నారు కానీ.. కొనేవాళ్లే లేరని చెప్పారు. యూరియా బస్తాలు కూడా ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. యాప్‌ల పేరుతో కాళ్లకు వాపులు తప్ప ఏమీ లేదని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ పెడితేనే.. రెండోవిడత రైతుబంధు ఇస్తున్నారని తెలిపారు. మళ్లీ తాను సభ పెడితేనే మూడోవిడత రైతుబంధు ఇస్తారా..? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హైడ్రాను తీసుకొచ్చారని.. నిజామాబాద్‌లోనూ తెస్తామని అంటున్నారని ప్రస్తావించారు. పేదల ఇళ్లను కూల్చివేయడమేనా? ఈ ప్రభుత్వ పని నిలదీశారు. బీఆరఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తిపారేస్తామని అన్నారు. హైడ్రా ఎత్తివేతపైనే తన తొలి సంతకం ఉంటుందని స్పష్టం చేశారు. మూసీ కోసం వేల ఇళ్లు కూల్చేస్తారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారమేనని ఆరోపించారు. మూసీ సుందరీకరణ వద్దంటలేం.. కానీ.. పేదల ఇళ్లు కూల్చివేత దేనికి? అని నిలదీశారు. రైతులకు నష్టమనే మీటర్లు పెట్టేందుకు తాము ఒప్పుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి మోకరిల్లి మీటర్లు పెడుతున్నారని.. మీటర్ల ఏర్పాటుపై యుద్ధం చేస్తామని కేసీఆర్ హెచ్చరించారు. బిఆరఎస్ నాయకులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పార్టీ ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డి

- జగిత్యాల సభ వేదికగా కెసిఆర్ ప్రకటన
- అన్నదమ్ముల్లా కలసి పనిచేస్తామని వెల్లడి

**జగిత్యాల, ఏప్రిల20 (సిరి న్యూస్):**

జీవన్ రెడ్డి బీఆరఎస్‌లో చేరారంటేనే ఊపు వస్తుందని పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా మాత్రమే కాదు.. పాత కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పరిసర జిల్లాల బాధ్యతలు చూడాలని కోరారు. జగిత్యాల జిల్లాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ వేదికపై జీవన్ రెడ్డి బీఆరఎస్‌లో చేరారు. ఆయనకు కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. జీవన్ రెడ్డిని పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నాని ప్రకటించారు. ఆరు నూరైనా.. నూటికి నూటి శాతం మళ్లీ బీఆరఎస్ ప్రభుత్వం వస్తుందని పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆరఎస్ ప్రభుత్వం వచ్చాక కూడా జీవన్ రెడ్డి అనేక పదవులు, సేవలు అందిస్తారని తెలిపారు. ఇది కేసీఆర్ మాట అని స్పష్టం చేశారు. 45 ఏండ్ల నుంచి మేం స్నేహితులం. భిన్న రాజకీయ సిద్ధాంతాల కారణంగా విడివిడిగా పనిచేశామని తెలిపారు. కానీ తమ స్నేహంలో లేదని పేర్కొన్నారు. బాధలు, సుఖాలు, అభిప్రాయలను పంచుకునేవాళ్లమని పేర్కొన్నారు. జీవన్ రెడ్డికి ఉండే నిబద్ధత, ప్రజా జీవితంలో పనిచేసిన పద్ధతి ఎందరికో ఆదర్శమని కొనియాడారు. ఆయన ఒక్క జగిత్యాలలోనే కాదు.. పాత కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా, పొరుగున ఉన్న అనేక జిల్లాల్లో ఆయనకు అభిమానులు ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నా.. మంత్రిగా ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. జగిత్యాల అభివృద్ధిని ఏమాత్రం విస్మరించలేదని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కరీంనగర్‌లో సభ పెడితే అక్కడికి ప్రజాప్రతినిధిగా జీవన్ రెడ్డి వచ్చారని తెలిపారు. అప్పుడు బోర్నపల్లి దగ్గర గోదావరిపై బ్రిడ్జి కావాలని అడిగారని గుర్తుచేశారు. అక్కడి నుంచే ఆదేశాలిచ్చి, 70 కోట్లు మంజూరు చేసి బ్రిడ్జి కట్టించానని తెలిపారు. తన నియోజకవర్గం పట్ల జీవన్ రెడ్డికి ఉన్న ప్రేమ అద్భుతమని కొనియాడారు. అందుకే జీవన్ రెడ్డికి మంచి పేరు ఉందని అన్నారు. జీవన్ రెడ్డి బీఆరఎస్‌లో చేరితే ఎలా ఉంటుందని పలువురు సర్వేలు చేసి చెప్పారని కేసీఆర్ తెలిపారు. జగిత్యాలతో పాటు చొప్పదండి, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి, ఇలా చాలా నియోజకవర్గాల్లో ప్రభావం ఉంటుందని ఆ సర్వేల్లో తేలిందని పేర్కొన్నారు. అది జీవన్ రెడ్డి విశిష్టత అని వివరించారు. జీవన్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానాన్ని ఒక సమితి ప్రెసిడెంట్‌గా ప్రారంభించి, ప్రజా సమస్యలపై పోరాడారని తెలిపారు. నిఖార్సైన ప్రజా కార్యకర్తగా నిరూపించుకుని అంచెలంచెలుగా ఎదిగి, అనేక పదవులు చూశారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డికి పదవులు కొత్త కాదు.. ఎమ్మెల్యేగా గెలవడం, మంత్రి పదవి అలంకరించడం అనేక రంగాల్లో పనిచేశారని గుర్తుచేశారు. జీవన్ రెడ్డిని మొన్న కలిసినప్పుడు.. కుటుంబంలో అన్నదమ్ముల్లా కలిసి పనిచేద్దామని చెప్పానని తెలిపారు. జీవన్ రెడ్డి బీఆరఎస్‌లో చేరారంటేనే ఒక ఊపు వస్తుందని కేసీఆర్ తెలిపారు. జగిత్యాల జిల్లా మాత్రమే కాదు.. పాత కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పరిసర జిల్లాల బాధ్యతలు చూడాలని కోరారు.

# అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తేస్తాం

- తొలి సంతకం దానిపైనే పెడతాం
- పంచాయతీలను నాశనం పట్టించారరు
- మున్సిపాలిటీలను మురికి కూపం చేశారు
- రిటైడర్డ్ ఉద్యోగులకు సొమ్ములు రావడం లేదు
- జగిత్యాల సభలో కెసిఆర్ ఘాటు విమర్శలు

**జగిత్యాల, ఏప్రిల్ 20 (సిరి న్యూస్):**

గ్రామ పంచాయతీలను నాశనం పట్టించారని.. మున్సిపాలిటీలను మురికి కూపం పట్టించారని కాంగ్రెస్ పాలనపై బీఆరఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. మరి ఏం సక్కగుందని ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ పోవాలి.. బీఆరఎస్ రావాలి అని జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయకులు అంటున్నారని తెలిపారు. వాళ్ల నోటి నుంచి వట్టిగానే ఆ మాట వస్తదా.. బాధ్యత లేకుండానే వస్తదా అని ప్రశ్నించారు. ఏం చూసినా సక్కగా లేకపోతే.. పొద్దున లేస్తే దోపిడి తప్ప ఇంకోటి లేకపోతే ఎందుకు ఈ పరిస్థితి వస్తుందని అడిగారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నాశనం.. ఉద్యోగస్తులు ఆగం.. రిటైర్డ్ ఉద్యోగస్తులు ఆగం.. విద్యార్థుల జీవితం ఆగం.. ఆటో కార్మికుల జీవితాలు ఆగం.. ఎవరు సక్కగున్నరు అని కేసీఆర్ అడిగారు. సంతృప్తిగా ఎవరున్నారని అన్నారు. ఈ అందానికి బోడిముండ హైడ్రాను తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో హైడ్రా ఉందని.. నిజామాబాద్‌కు నిద్రా తీసుకొస్తామని పీసీసీ ప్రెసిడెంట్ ఒకరు చెబుతున్నారని మండిపడ్డారు. రేపు జగిత్యాలకు జిద్రా అంటాడని సెటైర్ వేశారు. మీకేం కావాలి.. పేదోళ్ల కొంపలు కూల్చడమేనా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో మూడున్నర లక్షల మందికి ఎక్కడ ఉంటే అక్కడే పట్టాలిచ్చామని కేసీఆర్ గుర్తుచేశారు. కానీ ఇవాళ ఏం కూలగొడుతున్నారని మండిపడ్డారు. పిల్లలను పుస్తకాలు కూడా తీసుకోనివ్వరా.. అంత ఎగిర్తమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆరఎస్ ప్రభుత్వం వచ్చేది ఖాయమని తెలిపారు. బీఆరఎస్ అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజుల్లోనే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామని హామీ ఇచ్చారు. మొదటి సంతకంతోనే హైడ్రాను తీసి చెరువులో పడేస్తామని తెలిపారు. బీఆరఎస్ హయాంలో 46వేల చెరువులు మంచిగా చేశామని.. కానీ ఒక్క గుడిసె కూడా కూలగొట్టలేదని స్పష్టం చేశారు. మూసీ అని గరీబోళ్లను ఏడిపిస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పొద్దున లేస్తే నిద్రపోకుండా, వారి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 వేల ఇళ్లు కూలగొడతామని అంటున్నారని.. అది ధర్మమేనా అని ప్రశ్నించారు. మూసీని మంచిగ చేయాల్సిందేనని.. కానీ ఇళ్లు కూలగొట్టుడు ఎందుకని నిలదీశారు. భూములు కబ్జా పెట్టే రియల్ ఎస్టేట్ దందా తప్ప అందులో ఏమీ లేదని అన్నారు. ఈజీగా చేయగలిగిన దాన్ని నాశనం పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఏది చూసినా కూడా ఒకరకమైన దోపిడీ, ఒకరకమైన గుండాగిరి, అరాచకంతో ముందుకెళ్తున్నారే తప్ప.. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ఒక్క స్కీమ్ కూడా తీసుకురాలేదని మండిపడ్డారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పండబెట్టింద్రని.. ఏం రోగమని కేసీఆర్ ప్రశ్నించారు.

## 20 మాసాలుగా కాంగ్రెస్‌లో మానసిక క్షోభ

**జగిత్యాల,ఏప్రిల20 (సిరి న్యూస్):**

క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఇన్నేళ్లు కాంగ్రెస్ పార్టీలో కొనసాగానని మాజీ మంతంరి జీవన్ రెడ్డి తెలిపారు. కానీ 20 మాసాలు నా ఉసురుపోసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతకాలం ఈ మానసిక క్షోభ భరించాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ బలోపేతానికి నాలుగు దశబ్దాలు పోరాడితే చివరకు దక్కింది ఏంటి.. నా జీవితం చివరి దశలో ఈ మానసిక్ష క్షోభ ఏంటని జీవన్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమయంలో కేసీఆర్ నాకు చెయ్యిందించి అండగా ఉన్నారని తెలిపారు.

జగిత్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డి బీఆరఎస్‌లో చేరారు. కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. నా ప్రజా జీవితంలో ఇది ఒక మలుపుగా భావిస్తున్నానని రెడ్డి తెలిపారు. మీ అందరి అండదండలతో ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చూపెట్టిన వివక్షతో బీఆరఎస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. నేనేదో ఆశించి పార్టీ మారలేదని స్పష్టం చేశారు. నాలుగు దశాబ్దాల్లో ఎన్నో పదవులు చూశానని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని వీడాలని ఉద్దేశంతోనే పార్టీలో చేరానని చెప్పారు. బీఆరఎస్ ఆవిర్భావ సందర్భంలోనే కేసీఆర్ తనను పార్టీలోకి ఆహ్వానించారని జీవన్ రెడ్డి తెలిపారు. కానీ క్రమశిక్ష కలిగిన వ్యక్తిగా కాంగ్రెస్‌లోనే కొనసాగానని పేర్కొన్నారు. ఉద్యమ రథసారథిగా కేసీఆర్ తెలంగాణ సాధించారని అన్నారు. అలాంటి వ్యక్తితో పనిచేసే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ రైతుబంధు ప్రవేశపెట్టారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టిందని అన్నారు. కేసీఆర్ కల్యాణలక్ష్మీ పేరుతో రూ. లక్ష ఆర్థిక సాయం చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారని గుర్తుచేశారు. కానీ ఉన్న పథకాన్నే ఊడగొట్టే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. బోర్నపల్లి నిర్మాణానికి రూ.70 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాను చేసిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. కేసీఆర్ జగిత్యాలకు మెడికల్ కాలేజీ ఇచ్చారని తెలిపారు. వైద్య సేవలను విస్తరించారని పేర్కొన్నారు. గురుకుల ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేశారని చెప్పారు. గిరిజనులకు రిజర్వేషన్లను కూడా పెంచారని అన్నారు.

## కేసీఆర్ సమక్షంలో బిఆరఎస్‌లోకి జీవన్ రెడ్డి

**జగిత్యాల, ఏప్రిల్ 20 (సిరి న్యూస్):**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి తన అనుచరులతో కలిసి భారత రాష్ట్ర సమితి లో చేరారు. ఎర్రవెల్లి నివాసంలో బీఆరఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకున్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ స్వయంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన జీవన్ రెడ్డి ప్రధాన అనుచరులు, స్థానిక నాయకులు కూడా బీఆరఎస్ తీర్థం పుచ్చుకున్నారు. జీవన్ రెడ్డి వంటి అనుభవజ్ఞులైన నేత రాకతో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి ఒక్క రోజు వీఐపినే

**హైదరాబాద్,ఏప్రిల్20 (సిరి న్యూస్):**

జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో ఒక్క రోజు వీఐపి మాత్రమేనని ఎంపీ చామల కిరణ్ రెడ్డి అన్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువని ఎంపీ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ జీవన్ రెడ్డి చేరిక వాళ్ల కార్యకర్తలకే ఇష్టం లేదని తెలిపారు. ఆయన కాంగ్రెస్ లో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడారని విమర్శించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ సముచిత స్థానం ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ లో చేరిన సీనియర్ నేతల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. జీవన్ రెడ్డిని చేర్చుకుని కాంగ్రెస్ బలహీనపడిందని చెప్పే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ మునిగిపోయే పడవ అంటూ ఎంపీ కిరణ్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇక మాజీ మంత్రి హరీశ్ రావు దిల్లీ టూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో ముసలం మొదలైందన్నారు. జీవన్ రెడ్డిని ఎప్పుడూ హరీశ్ రావు పార్టీలోకి ఆహ్వానించలేదని తెలిపారు. జీవన్ రెడ్డి ఇంటికి కేటీఆర్ వెళ్లినప్పుడు హరీశ్ వెళ్లలేదన్నారు. రెండవసారి జగిత్యాలకు వెళ్లేటపుడు కేటీఆర్ హరీష్ రావు ఇంటికి వెళ్లి బతిమిలాడి తీసుకువెళ్లారంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఇంటికి జీవన్ రెడ్డి వచ్చినప్పుడు కూడా హరీశ్ రావు వెళ్లలేదని ఎంపీ తెలిపారు. కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకున్నారన్నారు. కేసీఆర్ సంవత్సరం తర్వాత ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తుంటే హరీష్ రావు దిల్లీ వెళ్లారంటూ వ్యాఖ్యానించారు.

# కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం

**జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 20 (సిరి న్యూస్):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి , మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం సూచన ప్రాయంగా వెల్లడించింది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ తిదితరులు పాల్గొన్నారు. ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు. గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, ప్రస్తుత స్థితిగతులు , పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యారేజ్ మరమ్మత్తులు ఎంతవరకు వచ్చాయి, వర్షాకాలం లోపు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు భద్రత , భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు , ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

**సిఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నార్వే రాయబారి హెచ్.ఈ. మే`ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం కలిసింది. జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి , పెటటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

# కాళేశ్వరం ప్రాజెక్టు దోషులను వదలం



**మొదటిపేజీ తరువాయి**

ప్రాజెక్టుకు రూ.11,700 కోట్లు ఖర్చు చేయగా దీంతో ఆర్థిక, రాజకీయ ప్రయోజనం లేదని కేసీఆర్ భావించి రీడిజైనింగ్ పేరుతో పేరు, ఊరు మార్చి అంచనాలను రూ.లక్షా 50 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు. 2016లో మొదలుపెట్టిన మేడిగడ్డను 2019లో పూర్తిచేశామని ప్రారంభించారని, ఇది అద్భుతమని భ్రమలు కల్పించి 2018 ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందారని విమర్శించారు. 2023లో మేడిగడ్డ కుప్పకూలగా అన్నిటినీ దాచిపెట్టి 2023 ఎన్నికల్లో ప్రయోజనం పొందాలనుకున్నా ప్రకృతి బయటపెట్టిందని అన్నారు. ప్రాజెక్టులో సమస్యలు రాగానే 2023 నవంబర్ 1 న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) ప్రాథమిక నివేదికను కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే ఇచ్చిందని తెలిపారు. ఆ నివేదికను ఆయన పట్టించుకోలేదని, ఈ దోపిడీపై పీసీ ఘోష్ కమిటీ సంపూర్ణ నివేదిక ఇచ్చిందని, దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించాలని కేంద్రానికి తమ ప్రభుత్వం తీర్మానం చేసి పంపిందని సీఎం రేవంత్ వివరించారు. కేసీఆర్, హరీశ్‌లను జైల్లో వేయాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కిషన్ రెడ్డి ఆనాడు అన్నారు కానీ కేంద్ర ప్రభుత్వం దీనిపై నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. కాళేశ్వరంతో ఇప్పటి వరకు లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేకపోయారన్నారు. నెల రోజుల ముందే అధికారులతో, సాంకేతిక నిపుణులతో ఇవాళ సమావేశం పెట్టుకున్నామన్నారు. అయితే నిజాలు బయట పడతాయని తెలిసి ఇవాళ కావాలని బీఆర్‌ఎస్ వాళ్లు పొలిటికల్ మీటింగ్ పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. అయినా తాము అనుమతులు ఇచ్చామని తెలిపారు. కాళేశ్వరంపై విచారణకు ఆదేశిస్తారని తెలిసి బీజేపీ నేతల కాళ్లు పట్టుకునేందుకు హరీష్‌రావు ఢిల్లీకి పరుగెత్తాడని మీడియా బయటపెట్టినా వాళ్లు దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదని అన్నారు. బీజేపీని అడ్డు పెట్టుకుని అవినీతి కేసుల నుంచి బయటపడతామంటే రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, అవసరమైన ప్రణాళికలతో ముందుకు వెళతామని హెచ్చరించారు. హరీశ్ తెలివి ఉంది మాట్లాడుతున్నాడో, తెలివి లేక మాట్లాడుతున్నాడో తెలియదు.. శ్రీపాద ఎల్లంపల్లి ఈ ప్రాజెక్టుకు ప్రాణవాయువు.. హరీష్ నిక్కరు తొడగకముందే ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉంది.. ఎల్లంపల్లి నీటితోనే రాష్ట్రంలో అత్యధిక పంట పండించారు అని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం విచారణపై సీబీఐ ఎందుకు మౌనంగా ఉంది.. తాము పదేపదే లేఖలు రాసినా ఎందుకు స్పందిచడం లేదు అని ప్రశ్నించారు. హరీష్ రహస్య పర్యటన వెనక మతలబు ఏంటో, ఢిల్లీలో ఎవరెవరిని కలిశారో హరీష్ బయటపెట్టాలన్నారు. తీర్పు ప్రకటించకముందు వాదించడానికి వీలుండదు.. మరి న్యాయవాదులను కలవడానికి వెళ్లాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును అలా వదిలేయం.. మరమ్మతులు చేసి నీరు అందిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాగా, రూ.203 కోట్లతో ఆరెంద దామెరకుంట గ్రామాల మధ్య మానేరు నదిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శంకుస్థాపన చేశారు.

**కాళేశ్వరం ఆలయ పునరభివృద్ధి, బస్టాండుకు శంకుస్థాపన : ఆలయంలో మహా రుద్రాభిషేకం**

శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయం అభివృద్ధికి సంబంధించి రూ.3.70 కోట్ల వ్యయం కాగల పనులకు, రూ.198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న కాళేశ్వరం బస్ స్టేషన్ పనులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. తొలుత శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని సీఎం, మంత్రులు దర్శించుకోగా ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శుభానంద దేవి ఆలయంలో పూజలు చేయగా ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రులను దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావులు శేష వస్త్రాలు, స్వామి వారి తీర్థప్రసాదాలతో ఘనంగా సన్మానించారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం వెల్లడించింది. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆలయ పునరభివృద్ధి, నూతన బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఆలయ పునరభివృద్ధి పనుల వివరాలను ముఖ్యమంత్రికి దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు వివరించారు .ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ తిదితరులు పాల్గొన్నారు. ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు. వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, ప్రస్తుత స్థితిగతులు, పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యారేజ్ మరమ్మతులు ఎంతవరకు వచ్చాయి.. వర్షాకాలం లోపు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు భద్రత, భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

**సీఎం పర్యటన సాగిందిఇలా..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో పర్యటన ఆలస్యంగా ప్రారంభమైంది. మధ్యాహ్నం మూడు గంటలకు కాళేశ్వరం దేవాలయానికి చేరుకోవాల్సి ఉండగా సాయంత్రం నాలుగు గంటల వరకు చేరుకున్నారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని, ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేపట్టారు. అనంతరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీని సాంకేతిక నిపుణులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు మరమ్మతుల కోసం చేపట్టాల్సిన చర్యలపై వారితో చర్చించారు. 5.30 గంటలకు ప్రారంభం కావలసిన మీడియా సమావేశం గంట ఆలస్యంగా ప్రారంభమైంది. మీడియా సమావేశానంతరం ఎనిమిది గంటలకు కాటారం మండలంలోని నస్తురుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా బహిరంగ సభలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సభకు జిల్లా నలుమూలల నుంచి భారీగా వాహనాలు తరలిరావడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక జామ్ ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

# 30 వరకు అజారుద్దీన్ మంత్రి పదవి

- **ఈలోగా ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదించాలి**
- **సీఎం వినతితో గవర్నర్ ఆమోదిస్తారా అన్న ఉత్కంఠ**

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (సిరి న్యూస్):**

నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యుడు కాని వ్యక్తి మంత్రి పదవి చేపడితే ఆరు నెలల్లో ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అదే విషయం మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్‌కూ వర్తిస్తుంది. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ముందు హడావుడిగా ఆయనను కేబినెట్‌లోకి తీసుకోగా గతేడాది అక్టోబర్ 31న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నెల 30తో ఆరు నెలల గడువు ముగుస్తుంది. ఈలోగా ఆయన ఎమ్మెల్సీ కాకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయక తప్పదు. ప్రస్తుతం గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై బీఆర్ఎస్ హయాం నుంచి వివాదాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకొచ్చాక కోదండరాం, అర్.అలీఖాన్ పేర్లను మంత్రివర్గం సిఫారసు చేసింది. దీన్ని బీఆరఎస్ నేతలు న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఇద్దరి ఎమ్మెల్సీ పదవులను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఆ తర్వాత అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును చేర్చి మళ్లీ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను మంత్రివర్గం సిఫారసు చేసింది కానీ, విషయం న్యాయస్థానంలో ఉండటంతో వారు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. ఎమ్మెల్సీల ఎంపికకు తమ ఉత్తర్వులు అడ్డుకావని ఇటీవల సుప్రీంకోర్టు చెప్పిన నేపథ్యంలో గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఎమ్మెల్సీ ఫైల్ క్లియరెన్స్ కోసం సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌ను కలిసినట్టు సమాచారం. వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించాలని కోరారు. వారం, పది రోజుల్లో గవర్నర్ ఆమోదిస్తే అజారుద్దీన్ మంత్రిగా ఉంటారు. లేదంటే మళ్లీ మాజీ కాక తప్పదు. బంతి ఇపుడు గవర్నర్ కోర్టులో ఉంది. కోదండరాం పేరును ఆమోదించేందుకు గవర్నర్ సానుకూలత వ్యక్తం చేసినట్టు తెలిసింది. అజారుద్దీన్ విషయంలో సందిగ్ధంలో ఉన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఏసీబీ కేసు నమోదైందని, మూడు ఎఫఐఆర్‌లు ఉన్నాయని గవర్నర్ కార్యాలయం గుర్తించినట్టు తెలిసింది. రూ.3.8 కోట్ల ఆర్థిక అవకతవకలపై ఈడీ విచారణ ఎదుర్కొన్నారని, ఈ కేసులో ఆయనపై చార్జిషీట్ ఉన్నదని గుర్తించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఫైల్‌ను న్యాయ సమీక్షకు పంపినట్టు తెలిసింది. న్యాయనిపుణుల సలహా మేరకు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. గవర్నర్ నిర్ణయంపై కోదండరాం, అజారుద్దీన్‌ల భవితవ్యం ఆధారపడి ఉంది.

## రూ.28కోట్లు అప్పు చేసిన

# గుండె ఆగింది!

- **గుండెలు బాదుకుంటున్న అప్పు ఇచ్చినోళ్లు**
- **అధిక మొత్తంలో వడ్డీ ఇస్తానని డబ్బు వసూలు**
- **గుండెపోటుతో శేఖర్ హఠాన్మరణం**
- **మృతుని ఇంటి వద్ద ఆందోళనకు దిగిన బాధితులు**
- **నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో ఘటన**

**నల్గొండ, సిరి న్యూస్, ఏప్రిల్20**

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి పట్టణంలో ఓ భారీ ఆర్థిక ఘటన వెలుగులోకి వచ్చింది. అధిక వడ్డీ ఆశచూపి సుమారు రూ.28 కోట్ల మేర అప్పులు చేసిన వ్యక్తి ఆకస్మికంగా మరణించాడు గ్రామస్తుల కథనం ప్రకారం పట్టణంలో. ఇస్తరాకుల వ్యాపారం నిర్వహిస్తున్న వరికుప్పల శేఖర్ అనే వ్యక్తి, గత కొంతకాలంగా స్థానికుల నుంచి భారీగా నగదు సేకరించాడు. నెలకు అధిక మొత్తంలో వడ్డీ ఇస్తానని నమ్మించడంతో, అనేకమంది భారీగా నగదును ఆయనకు అప్పగించారు. ఇలా సుమారు రూ. 28 కోట్ల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది.

**ఆందోళనలో బాధితులు..**

రెండు రోజుల క్రితం బెంగళూరులో ఉన్న శేఖర్ హఠాత్తుగా గుండెపోటుకు గురై మరణించారు. ఈ రోజు ఆయన మృతదేహాన్ని కొండమల్లేపల్లికి తీసుకువచ్చారు. శేఖర్ మరణ వార్త తెలిసిన బాధితులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. తమకు రావాల్సిన డబ్బులు ఎవరు ఇస్తారంటూ బాధితులు ఈ రోజు ఉదయం నుంచి శేఖర్ ఇంటి వద్ద ఆందోళనకు దిగారు. కష్టపడి దాచుకున్న సొమ్ము పోయిందని, ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, తమ డబ్బులు తిరిగి ఇప్పించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. సంఘటనా స్థలంలో ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.



# ఇచట ఆటస్థలాలు అద్దెకివ్వబడును!

**మొదటిపేజీ తరువాయి**

ఆధీనంలో అభివృద్ధి చెందిన పార్కులను సైతం కొన్ని కాలనీ సంఘాలు తమ సొంత ఆస్తిలా భావిస్తున్నాయి. 'ఇక్కడ ఆటస్థలం అద్దెకు ఇవ్వబడును' అనే తరహాలో బోర్డులు పెట్టకపోయినా, లోపాయికారీగా ప్రైవేట్ కార్యక్రమాలకు, ఎగ్జిబిషన్లకు అద్దెకు ఇస్తూ సామాన్యులను లోపలికి రానివ్వడం లేదు. ఒకవేళ ఎవరూ అద్దెకు తీసుకోని సమయంలో మాత్రమే కాలనీ వాసులు ఆ స్థలాన్ని వాడుకోవాలనే అలిఖిత నిబంధనలు అమలు చేస్తున్నారు.హైదరాబాద్ నగర పాలక సంస్థలో మొత్తం 1592. పార్కులుండగా వీటిలో 20 వరకు 2 ఎకరాల పైనే విస్తీర్ణం కలిగిన పార్కులున్నాయ్. ఇందులో 1047 పార్కులను నగర పాలక సంస్థ అభివృద్ధి చేస్తుంది. మిగితా వాటికి సైతం కావాల్సిన వ్యాయమ సామాగ్రి,పార్కులను. జిఎచ్ఎంసి ద్వారానే అభివృద్ధి చేస్తారు. కానీ ఆయా కాలనీ సంఘాలు వాటి నిర్వహణ చూస్తుంటాయి. కేవలం నిర్వహణ చూస్తున్నాం అనే ఆలోచనను వాళ్ళు వ్యాపార దృక్పతంగా మల్చుకుంటున్నారు. కాగా, ఆయా జీహెచ్ఎంసీ పరిధిలో పార్కులు కబ్జాకు గురికావడం, లేదా వ్యాపార కేంద్రాలుగా మారడగం గమనార్హం.

**అసోసియేషన్ల వ్యాపార తెలివితేటలు..**

కాలనీలో సమస్యలు పరిష్కరించాల్సిన అసోసియేషన్ ప్రతినిధులు, ఇప్పుడు ఆదాయ మార్గాల అన్వేషణలో పడ్డారు. పార్కు వైశాల్యం కొంచెం పెద్దగా ఉంటే చాలు, అక్కడ తాత్కాలిక స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు అనుమతులిస్తున్నారు. ఫంక్షన్ హాళ్లలో స్టాల్స్ పెడితే ఖర్చు ఎక్కువవుతుందని భావించే వ్యాపారులు, తక్కువ ధరకే పార్కులను ఎంచుకుంటున్నారు. ఇది చాలదన్నట్టు, ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న పార్కుల ముందు భాగాన్ని చిన్న చిన్న డబ్బాలకు, బడ్డీ కొట్టులకు అద్దెకు ఇస్తున్నారు. దీనివల్ల పార్కుకు వచ్చే వారి వాహనాలకు పార్కింగ్ స్థలం లేక రోడ్ల మీదనే నిలపాల్సి వస్తోంది. ఇది ట్రాఫిక్ సమస్యలకు దారితీయడమే కాకుండా, కాలనీ అందాన్ని కూడా దెబ్బతీస్తోంది.

**ప్రశ్నించే గొంతుకలపై అహంకారం**

ఈ అక్రమాలను ప్రశ్నించే వాకర్స్ లేదా కాలనీ వాసులపై అసోసియేషన్ ప్రతినిధులు మా ఇష్టం అంటూ అహంకారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాలనీ సంఘాల ఎన్నికలు కూడా ఇప్పుడు రాజకీయ ఎన్నికలంత ఖరీదుగా మారడానికి ఈ అద్దెల ఆదాయమే ప్రధాన కారణం. అధికారుల విషయానికి వస్తే, కళ్లముందే పార్కులు కబ్జా అవుతున్నా, అద్దెలకు ఇస్తున్నా జీహెచ్ఎంసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీని వెనుక స్థానిక రాజకీయ నాయకుల అండదండలు ఉండటమే ప్రధాన కారణమని తెలుస్తోంది.

## కావాలనే రేవంత్ సభకు పోటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 20:**

సీఎం రేవంత్ రెడ్డి రైతు సభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రేవంత్ సభ 20 రోజుల ముందే ఖరారైందంటూ కేసీఆర్‌కు తమది కౌంటర్ సభ కాదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆరఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు అలవాటేనన్నారు. జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని, పులి తిన్న ఆవుల గురించి బయటపెడతామని స్పష్టం చేశారు. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించలేదా అని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్‌లాగే జీవన్ కూడా బాధపడతారన్నారు. రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు. రేవంత్ పోవాలి మార్పు రావాలి అనే హక్కు జీవన్ రెడ్డికి ఎక్కడిదంటూ మహేశ్ కుమార్ నిప్పులు చెరిగారు.

# పరీక్షల వేళ కట్టుదిట్టమైన భద్రత

**హైదరాబాద్, ఏప్రిల్ 20 (సిరి న్యూస్):**

ఇంటర్, తెలంగాణ ఓపెన్ స్కూల్స్ సొసైటీ పరీక్షల సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టమైన భద్రత పెంచుతూ సైబరాబాద్ సీపీ రమేశ్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 20 నుంచి 27వ తేదీ వరకు ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో గుమిగూడ{ంపై నిషేధం విధిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులుగా ఉండటం నిషేధమని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేస్తున్నామన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ఉత్తర్వులు అమలు అవుతాయని వెల్లడించారు. పోలీస్, సైనిక సిబ్బంది, హోం గార్డులకు ఈ ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ విధులకు అనుమతి ఉంటుందని, అలాగే అంత్యక్రియల ఊరేగింపులకు మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు.

# మహిళా లోకానికి కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

**మొదటిపేజీ తరువాయి**

దొరతనానికి నిదర్శనమని మహిళా సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఆయన వ్యాఖ్యలు మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. వెంటనే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. నిజంగా ఈ పథకం పనికిరాదని భావిస్తే దాన్ని రద్దు చేస్తామని చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఈ ఉచిత బస్సు పథకం ద్వారా లక్షలాదిమంది మహిళలు ప్రతి రోజూ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుంటూ ఉద్యోగాలు, విద్య, ఆరోగ్య సేవలు సులభంగా పొందుతున్నారని ఆమె వివరించారు. ఇప్పటివరకు సుమారు రూ.10 వేల కోట్ల మేర మహిళలకు ప్రయాణ వ్యయ భారం తగ్గిందని తెలిపారు. ఇది కేవలం పథకం మాత్రమే కాదు, మహిళల ఆర్థిక స్వావలంబనకు, సామాజిక స్వేచ్ఛకు దారితీసే కీలక అడుగు అని స్పష్టం చేశారు. సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న ఈ పథకాన్ని ఓర్వలేక దాన్ని తక్కువ చేసి చూపించే ప్రయత్నం జరుగుతోందని మంత్రి విమర్శించారు. మహిళలు బయటకు రావడం, తమ పనులు స్వయంగా చేసుకోవడం ఇష్టపడని దొరతనపు ఆలోచనల వల్లే ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. మహిళల మనోభావాలను దెబ్బతీసినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**మహిళా ఉన్నతే తెలంగాణ ఉన్నతి : నస్తూరిపల్లి సభలో మంత్రి సీతక్క**

తమది పేదల, బడుగుల, అట్టడుగువర్గాల అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వం అని, మహిళా ఉన్నతి తెలంగాణ ఉన్నతి అని నమ్ముతున్నామని, అందుకే రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.60 వేల కోట్ల బ్యాంకు రుణాలు ఇప్పించామని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 4.70 లక్షల చిన్న పరిశ్రమలు మహిళలతో స్థాపింపజేసి సంపద సృష్టిస్తున్నామని, వారు అనేకమందికి ఉపాధి కల్పిస్తున్నారని చెప్పారు. భూపాలపల్లి జిల్లా నస్తూరిపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభలో తొలుత మంత్రి సీతక్క మాట్లాడారు. పంట కొనుగోలు కేంద్రాల్లో మహిళా సంఘాలకు పెద్ద పీట వేశామని, మొత్త కొనుగోలు కేంద్రాలు 8,251 ఉంటే వాటిల్లో ఐకేపీ సెంటర్లు 3,403 అంటే 40 శాతం కంటే ఎక్కువ కేంద్రాలు మహిళల చేతుల్లోనే ఉన్నాయని, ఈ సెంటర్లలో పంటల క్రయవిక్రయాల ద్వారా గత ఏడాది కమీషన్ల రూపంలో రూ.160 కోట్లు ఆడబిడ్డలు సంపాదించారని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామనే ఒక గొప్ప సంకల్పాన్ని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తున్నామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆడబిడ్డల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకొస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇటుకలు, సెంట్రింగ్ సామగ్రిని తమ మహిళా సంఘాలే సరఫరా చేస్తున్నాయని, ఇప్పటికే 720 ఇటుకల తయారీ యూనిట్లు, 170 సెంట్రింగ్ యూనిట్లు ఏర్పాటయ్యాయని మంత్రి సీతక్క వివరించారు. మహిళలకు శిక్షణ ఇచ్చి వ్యాపారాల్లో ఎదిగేలా చేస్తున్నామన్నారు. ఎండను లెక్క చేయకుండా అశేషంగా తరలి వచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజాపాలనIప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా రైతు ఉత్సవాలు జరుపుకుంటున్నామని చెప్పారు. బీజేపీ, బీఆరఎస్‌లు మహిళలను వంటింటికే పరిమితం చేసే కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ మహిళా పక్షపాత ప్రభుత్వం.. మహిళా బిల్లు పేరుతో బీజేపీ డీలిమిటేషన్ బిల్లు తెచ్చింది.. బీజేపీ బడా పారిశ్రామికవేత్తల రుణాలు మాఫీ చేస్తుంటే తమ ప్రభుత్వం రైతుల రూ.21 వేల కోట్ల రుణాలు మాఫీ చేసిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి ధీమా కల్పించేందుకు రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా కల్పిస్తున్నామన్నారు. రైతన్న ఖాతాల్లోకి ఇప్పటికి రూ.లక్ష కోట్లు వేశామని, తాము ఏడాదిన్నర కాలంలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. అప్పులపాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నామన్నారు. పార్టీ ఫిరాయింపుల పితామహుడు కేసీఆర్ సమస్యల మీద, రైతుల కోసం, మహిళల కోసం బయటకు రాలేదు.. కానీ ఫిరాయింపు నాయకులను చేర్చుకోవడానికి వస్తున్నారు.. ఇంటికి సమీపంలో ఉన్న అసెంబ్లీకి రారు కానీ రాజకీయ ఫిరాయింపు సభలకు వస్తారు.. వారికి ప్రజాప్రయోజనాలు పట్టవు.. ఫక్తు రాజకీయ ప్రయోజనాలే వారికి ముఖ్యం అని ఎద్దేవా చేశారు. త్వరలో మహిళా సంఘాలతో సీఎం సమావేశమవుతారని, ఆడబిడ్డలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన మరిన్ని చర్యలు తీసుకుంటారని మంత్రి సీతక్క చెప్పారు.



సంపాదకీయం

# కవిత పార్టీతో బీఆర్‌ఎస్‌కే దెబ్బ!

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్తపార్టీ ప్రకటన మరో నాలుగు రోజుల్లో రానుంది. ఆమె దూకుడు గా రాజకీయాలు నెరపుతున్నారు. టీఆర్‌ఎస్ పార్టీ పేరు ఖాళీగా ఉంది కనుక దానిని ఎవరైనా వాడుకో వచ్చని అన్నారు. అయితే ఈ నెల 25న ఆమె పార్టీ ప్రకటించనున్నారు. అప్పుడే పార్టీ పేరు ఏంటన్నది తెలుస్తుంది. ఈలోగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, బీసీలు లక్ష్యంగా ఆమె చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఇకపోతే టీఆర్‌ఎస్ పార్టీని పునరుద్దరించే ఆలోచన ఉన్నట్లు బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఇటీవల ప్రకటించారు. దీంతో ఇప్పుడు టిఆర్‌ఎస్ కవితకు దక్కిందా లేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రెండు పర్యాయాలు అధికారం దక్కడంతో అహంకారంతో విర్రవీగడం, ప్రజలను కావాలనే దూరం పెటట్టం, సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని చెప్పడం లాంటివన్నీ ప్రజలు గమనించారు. బుద్ధి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చిన ప్రజలు కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలో కూడా జగన్ ఇలాగే నిరంకుశంగా పాలించారు. సొంత డబ్బా కొట్టుకోవడం, సొంత ప్రయోజాలే పాలనగా చూడడం, మద్యం, ఇసుక, మట్టి మాఫియాలు పెరగడం వంటి కారణాలన్నీ తోడయ్యాయి. ప్రజాధనంతో విశాఖలో ఇంద్రభవనాలు కట్టుకోవడం వంటివన్నీ ఎదురుదెబ్బతీసాయి. అందుకే 11 సీట్లకే పరిమితం చేశారు. పాలకులు ఒళ్లు దగ్గరపెట్టుకుని పాలించాలి. తెలంగాణలో ఇప్పుడు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు కూడా ఇదేవిధంగా పనిచేస్తున్నారు. పైకి ప్రజాపాలన అని చెప్పి ప్రకటనలు చేయడం తప్ప, ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. ఇది రేవంత్ కూడా గుర్తించాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీకి కూడా ఇదే గతి పడుతుంది. ఇకపోతే అపర చాణక్యుడిగా పేరొందిన కేసీఆర్ 2023 ఎన్నికల్లో ఓడిపోయాక కనసీం అసెంబ్లీకి రావడం లేదు. ప్రజల్లోకి రావడం లేదు. ఠంచన్‌గా జీతాలు మాత్రం పొందుతున్నారు. ఈ క్రమంలో పార్టీ పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చే విషయం పరిశీలిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్‌గా మార్చాలనుకున్నప్పుడు అది సరైన నిర్ణయం కాదని వచ్చిన విమర్శలను పట్టించుకోలేదు. సరికదా జాతీయ పార్టీగా ప్రకటించి పలు రాష్ట్రాల్లో ఊరేగారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని వచ్చిన హెచ్చరికలను పెడచెవిన పెట్టారు. తెలంగాణ అన్న పేరుకు దూరమవడం తెలివి తక్కువ నిర్ణయమని గుర్తించలేకపోయారు. పార్టీలోని మెజారిటీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉండేవారు. అయితే ఎవరూ నోరు విప్పడానికి సాహసించలేకపోయారు. భిన్నాభిప్రాయాలను కేసీఆర్ ప్రోత్సహించేవారు కాదు. ఎవరు కూడా ఆయన నిర్ణయాలను నిలదీసే ధైర్యం చేసేవారు కాదు. ఇది పార్టీలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిదర్శనం. కెసిఆర్ చెప్పిందే వేదం అన్నట్లుగా పార్టీ నడిచింది. ప్రాంతీయ పార్టీల్లో ఇది సహజమే అయినా ఆలోచనలను పంచుకోవాలి. కేసీఆర్‌లో అపర చాణుక్యుడని, అనేక తెలివితేటలు ఉన్నాయని, ఆయన వేసే రాజకీయ ఎత్తుగడలకు తిరుగుండదని, ఆయన ఎలా చెబితే అలాగే జరుగు తుందని నమ్మే స్థితికి పార్టీ నేతలు వచ్చారు. ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా విస్తరించి భారత రాష్ట్ర సమితి పేరిట ఇతర రాష్ట్రాలలో కూడా పోటీ చేసి తగినన్ని సీట్లు గెలుచుకొని కేంద్రంలో చక్రం తిప్పుతానని కేసీఆర్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులను కలిసి తనకుతాను అతిపెద్ద నాయకుడిగా ఊహించుకున్నారు. జాతీయ రాజకీయాల పేరుతో నేల విడిచి సాము చేసిన కెసిఆర్ బొక్కబోర్లా పడ్డారు. తెలంగాణను బాగుచేయకుండా, అవినీతికి గేట్లు తెరిచి, జాతీయ రాజకీయాలు అంటూ కేసీఆర్ ఊరేగడాన్ని తెలంగాణ సమాజం కూడా హర్షించలేదు. ఫలితంగానే 2023లో కెసిఆర్ ఓడించారు. పార్టీలో సమష్టి నిర్ణయాలు, ఆలోచనలకు తావులేకుండా చేయడం వల్లనే కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నారు. దీనికితోడు తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న వారిని బయటకు తరిమేశారు. తమకు తిరుగు లేకుండా చూసుకున్నారు. పార్టీలో పోరాటం చేసిన వారెవరూ లేకుండా చేయడం వల్లనే బీఆర్‌ఎస్‌కు ప్రస్తుత దుస్థితి ఏర్పడింది. తండ్రీ, తనయులదే పెత్తనంగా సాగింది. ఇద్దరు నేతల్లో నియంతృత్వ పోకడలు పెరగడంతో సమష్టి నిర్ణయాలకు ఆస్కారం లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు తప్పులు చేశామని ఇంత కాలానికి కేటీఆర్ అంగీకరించారు. ఇదొక శుభ పరిణామం. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో, అతిశయంతో వ్యవహరించిన వారికి గుణపాఠాలు తప్పవు. ఎన్టీఆర్ అంతటి నాయకుడు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ ఉదంతాలు తెలిసి కూడా కేసీఆర్ అదే బాటలో అహంభావంతో వ్యవహరించారు. నేల విడిచి సాము చేశారు. పరాజయం మూటగట్టుకున్నారు. ఏ పార్టీకైనా బలమైన నాయకుడు ఎంత ముఖ్యమో స్వతంత్రంగా ఆలోచించి ప్రజాభిప్రాయాన్ని అధినాయకుడికి నిక్కచ్చిగా చెప్పగలిగిన నాయకులు కూడా అంతే అవసరం. కేవలం కొడుకు, అల్లుళ్లను పట్టుకుని వేలాడడం వల్లనే ఈ దుస్తితి ఏర్పడింది. కూతరు కవిత బయటకు పోయింది. ఆమె పార్టీ పెడితే మొదట దెబ్బతినేది కూడా బిఆర్‌ఎస్ అని గుర్తించాలి.

# హర్మూజ్ దాటొద్దు

- భారత నౌకలకు నేవీ 'రెడ్ అలర్ట్'!
- ఇరాన్ కాల్పుల నేపథ్యంలో అడ్వైజరీ..
- అనుమతి వచ్చే వరకు నిలపాలని ఆదేశం



**న్యూఢిల్లీ:** హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరడంతో భారత నౌకాదళం (ఇండియన్ నేవీ) అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. భారత పతాకంతో ప్రయాణిస్తున్న నౌకలపై ఇరాన్ బలగాలు కాల్పులు జరిపిన ఘటనను తీవ్రంగా పరిగణించిన నేవీ, తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఆ జలసంధి వైపు వెళ్లొద్దని నౌకలకు స్పష్టం చేసింది. ముఖ్యంగా లారక్ ఐలాండ్‌కు దూరంగా ఉండాలని సూచించింది. దేశ భద్రత మరియు వాణిజ్య ప్రయోజనాల దృష్ట్యా ఈ అడ్వైజరీ జారీ చేసినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల 'జగ్ అర్ణవ్', 'సన్మార్ హెరాల్డ్' అనే రెండు భారత నౌకలు హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తుండగా ఇరాన్ బలగాలు వాటిని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాయి. ఈ ఘటనపై భారత విదేశాంగ శాఖ ఇప్పటికే తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఢిల్లీలోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి ప్రభుత్వం గట్టి హెచ్చరికలు జారీ చేసింది. గతంలో ఇరాన్ నౌకల ప్రయాణానికి సహకరించిందని, కానీ ప్రస్తుత తీరు సరికాదని భారత్ స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధిని చివరిగా 'దేశ్ గరిమ' అనే ట్యాంకర్ సురక్షితంగా దాటినట్లు సమాచారం. హర్మూజ్ జలసంధి దిగ్బంధంతో చమురు సరఫరాకు ఆటంకం కలగకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇరాన్ మార్గానికి బదులుగా రష్యా నుంచి దిగుమతులు పెంచుకునేందుకు మార్గం సుగమం చేసింది. ఇందులో భాగంగా 11 రష్యా బీమా సంస్థలకు భారత్‌లో సేవలు అందించేందుకు అనుమతులు మంజూరు చేసింది. గ్యాస్‌ప్రోమ్ ఇన్స్యూరెన్స్, రోస్‌గోస్‌ట్రాక్, స్బెర్‌బ్యాంక్ వంటి సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. సాధారణంగా అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందిన 'పీ అండ్ ఐ క్లబ్స్' రష్యా నౌకలకు బీమా ఇవ్వవు కాబట్టి, భారత ప్రభుత్వమే నేరుగా రష్యా సంస్థలకు అనుమతినిస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకుంది. హర్మూజ్ జలసంధిలో ఇరాన్–అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వల్ల చమురు రవాణా అగిపోయే ముప్పు ఉంది. అయితే, రష్యా నుంచి వచ్చే నౌకలు ఎర్ర సముద్రం మీదుగా ఆసియాకు చేరుకునే అవకాశం ఉండటంతో భారత్ మాస్కో వైపు మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లకు అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ కూడా అనుమతులను పొడిగించడం భారత్‌కు కలిసివచ్చే అంశం. ఏది ఏమైనా, అంతర్జాతీయ ఉద్రిక్తతల మధ్య దేశీయంగా ఇంధన కొరత తలెత్తకుండా కేంద్రం వేగంగా అడుగులు వేస్తోంది.

# దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

- అధ్యక్షుడు లీ జె మ్యూంగ్‌తో ప్రధాని

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 20:** భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి.



అలాగే ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

## చమురు ధరలు దిగిరావచ్చు

యూఎస్ ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 20:** యూఎస్, ఇరాన్ మధ్య రాజీ కుదరకపోవచ్చన్న భయాలతో చమురు ధరల మళ్లీ పెరగడం మొదలెట్టాయి. ఈ నేపథ్యంలో అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్‌రైట్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూఎస్‌లో ఇంధన ధరలు ఇప్పటికే గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయని అన్నారు. అయితే, వచ్చే ఏడాది వరకూ గ్యాలన్ పెట్రోల్ ధరలు 3 డాలర్లకు పైబడే ఉండవచ్చని అన్నారు. 'ధరలు ఇప్పటికే పతాకస్థాయికి చేరుకున్నాయి. కాబట్టి ఇక తగ్గడం మొదలు కావచ్చు. ఈ ఏడాది చివర్లో లేదా వచ్చే ఏడాదికి కానీ ధరలు దిగిరాకపోవచ్చు' అని తాజాగా ఒక మీడియా సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. యుద్ధానికి ముగింపు పడితే ధరలు సహజంగానే తగ్గుముఖం పడతాయని అన్నారు. ప్రభుత్వ వర్గాలు మాత్రం ఇందుకు భిన్నమైన వాదనను వినిపిస్తున్నాయి. గ్యాలన్ పెట్రోల్ ధర 3 డాలర్ల కంటే దిగువకు చేరుకుంటుందని అన్నారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

బస్సు బోల్తాపడి 15మంది మృతి



**శ్రీనగర్, ఏప్రిల్ 20:** జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సమీపంలోని రామ్‌నగర్– ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. సోమవారం రామ్‌నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా ద్వారా కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు.






# ఇరాన్- అమెరికా శాంతి చర్చల్లో ప్రతిష్టంభన

చర్చలకు రావడం లేదని తేల్చిన ఇరాన్

**టెహ్రాన్, ఏప్రిల్ 20:** పాకిస్థాన్ వేదికగా అమెరికా–ఇరాన్ మధ్య సోమవారం జరగాల్సిన రెండో దఫా శాంతి చర్చలు ఆగిపోయాయి. చర్చలకు రావడం లేదని ఇరాన్ స్పష్టం చేసింది. యూఎస్ నౌకాదళం తమ కార్గో షిప్‌ను స్వాధీనం చేసుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఇరాన్ శాంతి చర్చల్లో పాల్గొనేది లేదని తేల్చి చెప్పింది. 22వ తేదీతో అమెరికా–ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం ముగియనుంది. కాల్పుల విరమణ ఒప్పందం గడువు ముగిసే లోపు అమెరికా–ఇరాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా శాంతి నెలకొంటుందని చాలా దేశాలు భావించాయి. అయితే ప్రపంచ దేశాల ఆశలు ఫలించలేదు. అమెరికా వైఖరి కారణంగానే శాంతి చర్చలకు వెళ్లడం లేదని టెహ్రాన్ పేర్కొంది. ఇరాన్ జెండాతో ఉన్న వాణిజ్య నౌక తౌస్కాను అమెరికా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. నౌకపై తొలుత కాల్పులు జరిపి ఆపై అదుపులోకి తీసుకున్నాయి . అమెరికా తమ నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది . ఈ చర్యను ఇరాన్‌పై దాడిగా భావిస్తూ త్వరలోనే ప్రతీకారం తీసుకుంటామని హెచ్చరించింది. అమెరికా చర్యలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, ఇస్లామాబాద్‌లో మలి విడత చర్చలకు రావడం లేదని ఇరాన్ తెలిపింది. అలాగే ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా దిగ్బంధనం కొనసాగించడం, శాంతి చర్చల నేపథ్యంలో అగ్రరాజ్యం పెట్టిన డిమాండ్లు కూడా ఇరాన్‌కు రుచించడం లేదు. ఈ నేపథ్యంలో రెండో దఫా శాంతి చర్చలు ప్రారంభం కాకుండానే విఫలమైనట్టు కనిపిస్తోంది.

# నేటికీ సమాజానికి బసవేశ్వరుడు మార్గదర్శకం

- వీరన్నగూడెంలో ఘనంగా బసవేశ్వర జయంతి
- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు
- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్

**గుమ్మడిదల, ఏప్రిల్ 20 (సిరి న్యూస్):**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరన్నగూడెం వార్డులో సోమవారం మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ ఆవరణలో ఉన్న బసవేశ్వర విగ్రహానికి సంఘం అధ్యక్షుడు బారాది ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ 12వ శతాబ్దంలోనే సమానత్వం, సామాజిక న్యాయం కోసం మహాత్మా బసవేశ్వరుడు చేసిన పోరాటం అపారమని పేర్కొన్నారు. కుల వివక్షలు లేని సమాజ నిర్మాణం ఆయన ముఖ్య లక్ష్యమని, ప్రతి మనిషిని సమానంగా చూడాలనే సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. బసవన్న ఆలోచనలు కేవలం చరిత్రలోనే కాకుండా, ప్రతి ఒక్కరి జీవన విధానంలో ప్రతిఫలిం చాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఆయన బాటలో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే లింగాయత్ సమాజ అభివృద్ధికి మున్సిపాలిటీ తరపున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సంఘం అభ్యర్థనలపై సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షేక్ గౌసియా హుస్సేన్, సురభి కుమార్ గౌడ్, సద్ది జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, సంఘం ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, సంఘం నాయకులు రమేష్ అప్ప, అఖిల్, నితిన్, శివనగాలు, విజయ్, సతీష్, శేఖర్, గుమాకర్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వేణు, వివిధ పార్టీల నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**సంఘ భవనానికి భూమి కేటాయించాలని వినతి**

జయంతి వేడుకల సందర్భంగా లింగాయత్ సంఘం నాయకులు మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘ కార్యక లాపాలు నిర్వహించుకునేందుకు భవన నిర్మాణానికి గాను మున్సిపాలిటీ పరిధిలో మూడు గుంటల భూమిని కేటాయించాలని కోరారు. దీనిపై చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ సంఘానికి అవసరమైన భూమి కేటాయింపు అంశాన్ని పరిశీలించి, చట్టప రమైన ప్రక్రియల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- బిజెపి నేత రాగి రాములు డిమాండ్

**రామాయంపేట, ఏప్రిల్ 20(సిరి న్యూస్)**



రామాయంపేట మండలంలో ఆదివారం సాయంత్రం సాయంత్రం అకాల వర్షం కురిసి వడగండ్లు కూడా పడడం జరిగిందని ఈ వడగండ్ల వాన అకాల వర్షం వల్ల రామాయంపేట మండలంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వారిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకో వాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన వడగండ్ల వాళ్లతో నష్టపోయిన పంటలను చూసినా అనంతరం రైతులను పరామర్శించారు.కోతకు వచ్చిన వరి నేలపాలైంది. సుమారుగా ప్రతి రైతు చేసిన వ్యవసాయ పొలం నుండి 20 శాతం నుంచి 40 శాతం వరకు వడ్లు పొలంలోనే రాలిపోవడం జరిగిందన్నారు..దానివల్ల ఈసారి రామాయంపేట మండలంలో వరి దిగుబడి కూడా చాలా తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు,నష్టపోయిన రైతాంగానికి వెంటనే రాష్ట్ర పరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తా ఉంది. వరి రైతులకే కాకుండా మామిడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు అనేక మామిడి తోటల్లో నిన్న జరిగిన వడగళ్ల వాళ్లకు మామిడికాయలు అన్ని కూడా నేలమీద రాలిపోవడం జరిగింది దానివల్ల కూడా ఈ మామిడి రైతులు వరి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. ఇంత జరిగినప్పటికీ ఈ రెవిన్యూ సిబ్బంది గానీ అగ్రికల్చర్ సిబ్బంది గానీ ఇప్పటివరకు స్పందించకుండా కనీసము ఎక్కడెక్కడ రైతులు నష్టపోయింద్రు వాళ్ళ సర్వే చేసి నష్ట పరిహారాన్ని అంచనా ఏసి ఇప్పటివరకు కూడా పంపకపోవడం అనేది నియము,బా ధాకరము. కలెక్టర్ కల్పించు కొని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.

# జనగణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

- రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్

**వెల్దుర్తి ఏప్రిల్ 20,(సిరి న్యూస్):**



వెల్దుర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ యందు సోమవారం మండల రెవెన్యూ అధికారులు, అలాగే రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్,జనగణన ఫీల్డ్ ట్రైనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దుర్తి మండల పరిధిలో త్వరలో చేపట్ట బోయే జన గణన ప్రక్రియను ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ,ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని డాటా సేకరణలో ప్రతి ఇంటిని సందర్శించి, ఖచ్చితమైన సమాచారం సేకరించేలా చర్యలు తీస్కోవాలన్నారు. జనగణన ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి వారు స్వచ్ఛందంగా సమాచారం తెలిపేలా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు బ్యాచ్ ల వారిగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి జనగణన చేపట్టాల్సిన విధివి ధానాలు, నిబంధనల, జనగణన విధుల్లో తీస్కోవల్సిన జాగ్రత్త చర్యల పై క్లుప్తంగా వారికి వివరించాలని సూచించారు. డేటా సేకరణ లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జనగణన ప్రక్రియను సమర్థ వంతంగా నిర్వహించేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ ,జనగణన ట్రైనర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడీలలో విద్యాబోధన

- గ్రామ సర్పంచ్ గడ్డం లావణ్య
- నాగిరెడ్డి గూడెంలో అంగన్వాడి ఆన్యువల్ డే వేడుకలు

**గుమ్మడిదల ఏప్రిల్ 20( సిరి న్యూస్ ):**



గుమ్మడిదల మండల పరిధిలోని నాగిరెడ్డి గూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఆన్యువల్ డే కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గడ్డం లావణ్య చిన్నారి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తూ, వారి ప్రతిభను అభినందించారు. సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు ఇప్పుడు ప్రైవేటు విద్యా సంస్థలకు దీటుగా బలోపేతం కావడం జరిగిందన్నారు. చిన్నారుల్లో ప్రతిభ, నైపుణ్యాల పెంపుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయి అని అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అనిత మాట్లాడుతూ బాలల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్య విషయంలో తల్లిదండ్రులు మరింత చైతన్యంతో ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. చిన్నారుల అభివృద్ధిలో అంగన్వాడి కేంద్రాల పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాం స్కృతిక, విద్యా కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ విట్టల్ రెడ్డి, వార్డు సభ్యులు రాజు, గోవర్ధన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్షికోత్సవ వేడుకలు..

- మూడు రోజులపాటు ఉత్సవాలు
- ఉత్సవాలకు ముస్తాబైన దేవాలయాలు

**తూప్రాన్ ఏప్రిల్ 20 సిరి న్యూస్**



తూప్రాన్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మాత దేవాలయ 13వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం వరకు ఉత్సవా లను నిర్వహి స్తున్నట్లు నిర్వాహకులు గౌడ సంఘం సభ్యులు తెలిపారు పోచమ్మకు బోనాలు అమ్మవారి అభి షేకం దర్శనం ఉదయం 11 గంటలకు కుంకుమార్చన అన్న ప్రసాద వితరణ 21వ తేదీ మంగ ళవారం సాయంత్రం 6 గంటలకు రేణుక ఎల్లమ్మకు బోనాలు సమర్పణ జమదగ్ని స్వామివారి కల్యాణో త్సవం విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు తూప్రాన్ మండలంలోని గౌడ సోదరు లందరూ కుటుంబ సమేతంగా ప్రజలు విచ్చే సి కార్యక్ర మాల్లో పాల్గొని అమ్మవారి కృపాక టాక్షాలు పొందాలని తెలిపారు ఉత్సవాల కోసం గత పది రోజులుగా అమ్మవారి దేవాల యాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది అంగరంగ వైభవోపేతంగా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు

# శ్రీ మహాలక్ష్మి నర్సింగ్ హోమ్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్



**వెల్దుర్తి ఏప్రిల్ 20,(సిరి న్యూస్):**

వెల్దుర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన శ్రీ మహాలక్ష్మి నర్సింగ్ హోమ్ ను వెల్దుర్తి గ్రామ సర్పంచ్ దండెం ఆదర్శ్,ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి చుట్టుపక్కల అనేక గ్రామాలు ఉన్నందున అంతేకాకుండా మండలంలో నిరుపేద ప్రజలు ఎక్కువగా ఉన్నందున వారికీ అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స చేయించాలని అంతేకాకుండా నిరుపేదల ప్రజలకు సేవ చేయాలని మూడు నెలలకు ఒకసారి ఫ్రీ మెడికల్ క్యాంప్ పెట్టి ప్రజలకు సేవ చేయాలని కూడా నర్సింగ్ హోమ్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, పాల్గొన్నారు.

# ఆహ్లాదానికి ఆ పోలీస్ స్టేషన్..





**కొండాపూర్ ఏప్రిల్ 20 (సిరి న్యూస్)**

సమస్యలతో వచ్చే ఫిర్యాదుదారులకు ఆ పోలీస్ స్టేషన్ ఆహ్లాదాన్నిస్తూ సేద తీరుస్తుంది. కొండాపూర్ పోలీస్ స్టేషన్లో మహా వృక్షాలు మండుటెండలకు నిలువ నీడనిస్తూ చల్లటి వాతావరణాన్ని కలిగిస్తుంది. సమస్యలపై ఫిర్యాదులు ఇవ్వడానికి వచ్చే ఆర్జిదారులకు మైమరిపించే చల్లదానాలు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న చెట్ల నీడ కలగజేస్తున్నది.

# తెలంగాణ రైతు సంఘం జిల్లా 3వ సభలు

## రైతుల సంక్షేమం కోసం నిరంతర పోరాటం

## రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు జంగారెడ్డి




**కొండాపూర్ ఏప్రిల్ 20 (సిరి న్యూస్ )**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై అనుసరిస్తున్న వ్యతిరేక చట్టాలపై రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేసేది రైతు సంఘాలు, ప్రజా సంఘాలేనని రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు జంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొండాపూర్ రైతు వేదికలో తెలంగాణ రైతు సంఘం జిల్లా మూడవ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునేలా ఢిల్లీలో 13 నెలలు పోరాటం చేసింది గుర్తు చేశారు. ఆదాని,అంబా నీలకు తొత్తులుగా మారి ప్రజా ఆస్తులను ప్రైవేటీకరణ చేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. జిల్లా ఉపాధ్యక్షుడు జయరాజు మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధి పేరుతో పంట సాగు భూములను సరికాదన్నారు. మాందాపూర్, మునిదేవునిపల్లి లో ఉన్న అసైన్డ్ భూముల రైతులకు భూమికి భూమి 2013 చట్టం ప్రకారం పరిహారం, బహిరంగ మార్కెట్ ధరను కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికార ప్రతిపక్ష నాయకుల రైతుల సాగు భూమి లాక్కోవడం పరిపాటిగా మారిందన్నారు. రైతులు పండించిన పంటకు రైతులే ధర నిర్ణయించేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సింగూర్ జలాలను కుడికాలువ పనులను చేపట్టి కట్టు కాలువల ద్వారా సాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజయ్య,సాయిలు, రమేష్ గౌడ్,నర్సింహారెడ్డి,నరసింహులు, వివిధ మండలాల నాయకులు రైతులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రావి ఆకుపై బసవేశ్వరుడి చిత్రం

మునిపల్లి ఏప్రిల్ 20 (సిరి న్యూస్)



విశ్వగురు మహాత్మ బసవేశ్వరుని జయంతి సందర్భంగా రావి ఆకుపై బసవేశ్వరుని చిత్రాన్ని గీసి తన భక్తిని చాటుకున్నారు ఓ ఉపాధ్యాయురాలు. మండలంలోని గోపులారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మేకల అనురాధ 893 వ బసవేశ్వరుని జయంతి సందర్భంగా రావి ఆకుపై బసవేశ్వరుని చిత్రాన్ని గీసి ప్రశంసలు అందుకున్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ రోడ్లకు మహార్దశ



మునిపల్లి ఏప్రిల్ 20(సిరి న్యూస్)

కాంగ్రెస్ పార్టీ హాయాంలోనే గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ చేరుకున్నదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగన్నగారి సతీష్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని చిన్న చెల్మడ గ్రామం నుండి ఖమ్మంపల్లి గ్రామం వరకు 98 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులకు ఆయన సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రసూల్ పటేల్ స్థానిక సర్పంచ్ రుద్ర గాయత్రికృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

### ఎమ్మెల్యే జీఎంఆర్





రామచంద్రపురం, ఏప్రిల్ 20, (సిరి న్యూస్):

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పీవీ నరసింహ రావు ఆడిటోరియంలో వారం రోజుల ఉచిత మెగా యోగా, ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ శిబిరాన్ని పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యం కోసం యోగ ఎంతో అవసరమని తెలిపారు. ప్రతిరోజూ యోగాసనాలు, ప్రాణాయామం చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు.వారం రోజుల పాటు నిర్వహించే ఈ యోగా శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు

మునిపల్లి ఏప్రిల్ 20 (సిరి న్యూస్):



గ్రామాల్లో ఘనంగా జరిగాయి. మండలంలోని వేళా సంఘం గ్రామంలో జరిగిన బసవేశ్వరుని జయంతి వేడుకల్లో మండల పరిషత్ మాజీ అధ్యక్షులు రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గౌరెడ్డిగారి నారాయణరెడ్డి, గ్రామ బసవేశ్వర కమిటీ అధ్యక్షుడు కుప్నాగారం శివకుమార్ నాయకులు పడమటి సంగన్న, కుప్నాగారం సంగమేశ్వర్,ఖ్యాతం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల రాజ్యాధికారమే తెలంగాణ జాగృతి లక్ష్యం.!

- తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు వీరప్పగారి రమేష్ గౌడ్

మెదక్ఏప్రిల్,20(సిరిన్యూస్)




రాష్ట్రంలోని సబ్బండ వర్గాల రాజ్యాధికారం కోసం తెలంగాణ జాగృతి నిరంతరం పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు వీరప్పగారి రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంతో పాటు దూప్ సింగ్ తండాలో తెలంగాణ జాగృతి నూతన పార్టీ ఆవిష్కరణ పోస్టర్ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని కులాలను రాజ్యాధికారానికి దూరంగా ఉన్నాయని వారిని రాజకీయంగా ఎదిగే విధంగా తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలిపారు.తెలంగాణ జాగృతి నూతన పార్టీ ఆవిష్కరణ ఈనెల 25న మేడ్చల్ జిల్లా ఆధ్యా కన్వెన్షన్ హాల్లో పార్టీ నిర్మాణం ఆవిష్కారం జరుగుతుందని నూతన పార్టీ ఆవిష్కరణలో రాష్ట్రానికి సంబంధించిన అన్ని కోణాలు అధ్యయనం చేసి కమిటీలు వేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో నీరు నిరుద్యోగం ఆరోగ్యం పలు సమస్యలపై అధ్యయనం చేసి నూతన పార్టీ ఏర్పాటు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఏర్పాటు చేస్తున్నారని ఉద్యమకారులు మేధావులు నూతన పార్టీకి అండగా ఉంటూ సభను విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి హరిచంద్, శివలాల్, బద్రు, రవి, బన్సీలాల్, సురేందర్, నరేందర్, సాయిలు, యాదగిరి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా
- జోగిపేటలో ఘనంగా బసవేశ్వర జయంతి ఉత్సవాలు

జోగిపేట, ఏప్రిల్ 20, సిరి న్యూస్:



విశ్వగురు, మహాత్మ బసవేశ్వర 893 వ జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం జోగిపేట చౌరస్తాలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . పట్టణ 16వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త, దార్శనికుడు, కవి, రాజనీతిజ్ఞుడుగా అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. వారి బోధనలు, ఆశయాలు ఆచరణీయమన్నారు. 'పనే ప్రత్యక్ష దైవం' అని వారు బోధించారన్నారు. ప్రతి వ్యక్తి తన కష్టార్జితం తో జీవించాలని, శ్రమకు గౌరవం ఇవ్వాలని వారు చాటి చెప్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నీలిమ, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఎ.చిట్టిబాబు, కౌన్సిలర్లు, వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు రవి, నాయకులు పట్లోళ్ల రవి, అంబలిగే రమేశప్ప, రాజేందర్, జోగినాథ ఆలయ పూజారి భద్రప్ప, ఇతర ప్రజాప్రతినిధులు, లింగాయత్ సమాజం తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఎన్‌సీసీపై అవగాహన కార్యక్రమం

- క్యాడెట్లకు శిక్షణ, అవకాశాలపై వివరణ

రామచంద్రపురం, ఏప్రిల్ 20, (సిరి న్యూస్):



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో క్రీడలు, ఎన్‌సీసీ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్‌సీసీ క్యాడెట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) పరిధి, శిక్షణ, అవకాశాల గురించి ఈ కార్యక్రమంలో వివరించారు.ఈ సందర్భంగా వార్షిక శిక్షణా శిబిరం (ATC), గణతంత్ర దినోత్సవ శిబిరం (RDC), తల్ సైనిక్ శిబిరం (TSC), ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (EBSB) వంటి వివిధ శిబిరాల ప్రాముఖ్యతను ఎన్‌సీసీ అధికారులు, సీనియర్ క్యాడెట్లు వివరించారు. ప్రజెంటేషన్లు, వీడియోల ద్వారా మ్యాప్ రీడింగ్, దిక్సూచి వినియోగం, దూరం అంచనా, క్షేత్ర సంకేతాలు, నిర్దిష్ట సమయంలో టెంట్లు వేయడం, డ్రిల్, శారీరక శిక్షణ, ఆయుధ నిర్వహణ, సాంస్కృతిక మార్పిడి, జాతీయ స్థాయి పోటీలు వంటి కార్యకలాపాలను క్యాడెట్లకు పరిచయం చేశారు.క్రమశిక్షణ, నాయకత్వం, జట్టు స్ఫూర్తి, జాతీయ భావన పెంపొందించడంలో ఈ శిబిరాల పాత్ర కీలకమని ఈ సందర్భంగా తెలిపారు. ఎన్‌సీసీ శిక్షణ కేవలం సాధారణ డ్రిల్స్‌కు మాత్రమే పరిమితం కాకుండా బాధ్యతాయుతమైన, ఆత్మవిశ్వాసం గల పౌరులుగా తీర్చిదిద్దే పరివర్తనాత్మక అనుభవాలను అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ అజయ్ కుమార్ సీనియర్ క్యాడెట్ల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు





- ఎమ్మెల్యే జీఎంఆర్
- తాగునీరు, విద్యుత్, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి
- గడ్డపోతారం పరిధిలో నూతన ఎస్టిపి ప్రతిపాదన

రామచంద్రపురం, ఏప్రిల్ 20 (సిరి న్యూస్):

పటాన్‌చెరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావే శం నిర్వహించారు.ఈ సందర్భంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ పంపిణీ, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. లో వోల్టేజ్ సమస్యలు నివారించేందుకు అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఐదు మున్సిపాలిటీల్లో రూ.75 కోట్ల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొత్త కాలనీలకు తాగునీరు, మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అమీన్పూర్ పరిధిలో రూ.23 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడిం చారు.గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నూతన ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ కంఠాల పరిధిలో ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలిసి పరిష్కరించాలని ఆదే శించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఎమ్మెల్యే సూచిం చారు. పటాన్‌చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ ఏప్రిల్,20(సిరిన్యూస్)



ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ 74 ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ప్రజావాణి నిర్వహించినట్లు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభినయ నర్తకి 'రాజనాల నందిత'!

- మూడున్నరేళ్ల ప్రాయంలోనే అరంగేట్రం..
- మాతృత్వపు ఒడిలో నాట్య విద్యార్జన
- (జి ఎస్ ఎస్ రెడ్డి )

**తెలంగాణ బ్యూరో (సిరి న్యూస్):**

నాట్యకిన్నెర కుమారి రాజనాల నందిత చిన్నప్పటి నుంచే నాట్యంపై అపారమైన ఆసక్తిని పెంచుకుని తన కళా ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆమె ప్రయాణంలో అత్యంత విశేషమైన అంశం ఏమిటంటే, కేవలం మూడున్నర సంవత్సరాల పసితనంలోనే వేదికపై నాట్య ప్రదర్శన ఇచ్చి అందరినీ అబ్బురపరిచారు. మాతృ సాన్నిధ్యంలోనే నాట్య విద్యను అభ్యసించిన నందిత, తన తల్లి మార్గదర్శకత్వంలో అడుగులు వేస్తూ ప్రతి అడుగులోనూ క్రమశిక్షణ, అభినయం, లయపై పట్టు సాధించింది. ఈ మాతృశిష్య పరంపర ఆమె కళకు మరింత సాంప్రదాయ విలువను, నిశితమైన నైపుణ్యాన్ని తీసుకు వచ్చింది. చిన్న వయసులోనే ప్రారంభమైన ఈ నాట్య ప్రయాణం ప్రస్తుతం అనేక వేదికలపై అద్భుత ప్రదర్శనలతో నిరంతరాయంగా కొనసాగుతోంది. నందిత తన నృత్యంలో ప్రదర్శించే భావవ్యక్తీకరణ, విశిష్టమైన నాట్యశైలి మరియు లయబద్ధత ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, జాతీయ స్థాయి నృత్య ఉత్సవాలు మరియు పోటీలలో పాల్గొని తన అసాధారణ ప్రతిభను ఆమె నిరూపించుకుంది. ప్రతి ప్రదర్శనతోనూ కొత్త శిఖరాలను చేరుకుంటూ, భారతీయ సాంప్రదాయ నాట్యాన్ని భావితరాలకు మరియు ప్రపంచానికి చాటిచెప్పేలా ఆమె నిరంతరం కృషి చేస్తోంది.

**ఎన్నో అరుదైన గౌరవాలు..**

ఆమె ప్రతిభకు గుర్తింపుగా చిన్నతనంలోనే అనేక అరుదైన గౌరవాలు దక్కాయి. తాను 7వ తరగతి చదువుతున్న సమయంలోనే ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం విశేషం. విద్యాపరంగా కూడా నాట్య సాధనను కొనసాగిస్తూ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నుండి నాట్యంలో సర్టిఫికెట్ మరియు డిప్లొమా కోర్సులను విజయవంతంగా పూర్తి చేశారు. వివిధ కళా సంస్థలు ఆమెలోని నైపుణ్యాన్ని గుర్తించి 'నాట్యకిన్నెర', 'నాట్య చతుర', 'అభినయ నర్తకి', 'బాల మయూరి' వంటి ఎన్నో బిరుదులతో సత్కరించాయి. తాను ఎంతో ఉత్సాహంతో, ఇష్టంగా నేర్చుకున్న ఈ నాట్య విద్యను భావితరాలకు అందించడమే లక్ష్యంగా, ప్రాచీన గురుశిష్య పరంపరను కొనసాగించాలని నందిత నిశ్చయించుకున్నారు.

**నాట్యం అంటే మనసు మాట్లాడే భాష**

నాట్యాచార్యురాలు రాజనాల శ్రీదేవి మాట్లాడుతూ.. నాట్యం అంటే మనసు మాట్లాడే భాష. ఒక నర్తకి తన భావాలను ప్రపంచానికి తెలియజేసే అద్భుతమైన శక్తిని కలిగి ఉంటుంది. భవిష్యత్తులో నాట్యం నేర్చుకోవాలనుకునే వారికి నా సందేశం ఒక్కటే.. నాట్యం మనలో గొప్ప క్రమశిక్షణను పెంచుతుంది, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది మరియు వ్యక్తిత్వాన్ని అందంగా మలుస్తుంది. ఇది శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ఆనందాన్ని ఇస్తూనే జీవితానికి ఒక అర్థాన్ని ఇస్తుంది. పిల్లల భవిష్యత్తుకు సాంప్రదాయ కళలు ఒక మంచి మార్గం అని ఆకాంక్షించారు.

**నందిత ఏం చెబుతోందంటే..**




నాట్యం నా స్వరూపం.. నా సాధన. నాట్యం అనేది కేవలం అడుగుల కదలిక మాత్రమే కాదు, అది మన సంస్కృతికి ప్రతిబింబం. ప్రతి కదలికలోనూ ఒక భావం ఉండాలి, ప్రతి భావంలోనూ జీవం ఉండాలి. ఈరోజు నేను ఈ స్థాయిలో నిలబడటం వెనుక ఎన్నో ఏళ్ల కఠిన సాధన, గురువుల ఆశీస్సులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉన్నాయి. మన సంప్రదాయ కళలను కాపాడటం మనందరి బాధ్యత. పిల్లల్లోని ప్రతిభను గుర్తించి తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలి అని సందేశాన్ని ఇచ్చారు.
















## రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయండి




**• టీపీటీఎఫ్ పిలుపు**

**మెదక్ ప్రతినిధి, ఏప్రిల్20(సిరి న్యూస్)**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్ ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 30వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర విద్యా సదస్సుకు జిల్లాలోనీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి విజయవంతం చేయ్యాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంగోటి యాదగిరి, ప్రధాన కార్యదర్శి పట్లోరి వెంకట్ రామ్ రెడ్డి లు పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాదగిరి, వెంకట్ రామ్ రెడ్డిలు విద్యా సదస్సు గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. విద్య అందరికీ సమానంగా అందకుండా విధానాలు రూపొందిస్తున్నారు అని అవేదన వ్యక్తంచేశారు.విద్యారంగానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నిధులను కేటాయించడం లేదని ,వందలాది ప్రభుత్వ పాఠశాల మూసివేతకు రంగం సిద్ధం చేస్తున్నదని వాపోయారు. ఇటువంటి సందర్భంలో ప్రభుత్వ బడుల పరిరక్షణ కోసం, విద్య అందరికీ సమానంగా అందడం కోసం,విద్య ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని నైబర్హుడ్ కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ రాష్ట్ర విద్యా సదస్సును నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్యఅతిథిగా పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ ,గౌరవ అతిథిగా ప్రొఫెసర్ ఎం కోదండరాం హాజరుకానున్నారని తెలిపా రు."నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విలువలు" అను అంశంపై విద్యా పరిరక్షణ కమిటీ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ "తెలంగాణలో అసమాన విద్య విద్యారంగ సంక్షోభం" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం,"పశ్చిమాసియా యుద్ధం ప్రపంచ రాజకీయాలు" అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె.శ్రీనివాస్ విద్యా సదస్సులో ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగయ్య, హీరా లాల్, రాజేంద్ర ప్రసాద్, నజీరుద్దీన్, అల్వాల రమేష్, సంగీత ,ఉపాధ్యాయ దర్శిని మాజీ సంపాదకులు శశిధర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సాయి బాబా, నసీరుద్దీన్, మంగ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ అదనపు ఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్



**• ఘనంగా స్వాగతం పలికిన జిల్లా పోలీస్ అధికారులు**

**మెదక్ఏప్రిల్,20(సిరిన్యూస్)**

మెదక్ జిల్లా అదనపు ఎస్పీగా విచ్చేసిన విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ గారికి మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు సోమవారం ఘనంగా స్వాగతం పలికారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మెదక్ జిల్లా కు బదిలీ పై విచ్చేసారన్నారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గార్డ్ ఆఫ్ ఆనర్‌ను స్వీకరించారు. అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. అనంతరం ఆయన అధికారులతో సమావేశమై జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితులపై జిల్లా అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల భద్రత, చట్టసంరక్షణలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## కో-ఆప్షన్ సభ్యుల దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు



**మెదక్ ఏప్రిల్,20(సిరిన్యూస్)**

మెదక్ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల నియామకానికి దరఖాస్తులను అభ్యర్థులు సమర్పించారు.ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు మందుగుల. గంగాధర్, కౌన్సిలర్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరీచర్ల అనూష దరఖాస్తును మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,పట్టణ పార్టీ అధ్యక్షులు, మందుగుల. గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్,నాయకులు మేడం బాలకృష్ణ,కౌన్సిలర్లు.గంట సంపత్, ఏండి.మన్సూర్, శివరామకృష్ణ,హరిత నర్సింగ్ రావు, ముత్యం గౌడ్, మాజీ కౌన్సిలర్ గేలెన్, జాయిముగ్రే, క్రాంతి దీప్,తదితరులు పాల్గొన్నారు.

## 330 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్



**తూప్రాన్ ఏప్రిల్ 20 సిరి న్యూస్**

తూప్రాన్ పట్టణంలోని టోల్‌గేట్ వద్ద సోమవారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక లారీ అనుమానాస్పదంగా కనిపించడంతో ఆపి తనిఖీ చేయగా అందులో పిడిఎస్ బియ్యం అక్రమంగా హైదరాబాద్ నుండి గుజరాత్ కు రవాణా చేస్తున్నట్టు గుర్తించి సంబంధిత సివిల్ సప్లైస్ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి 330 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని లారీ డ్రైవర్ రాజు వాహన యజమాని రతన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు కార్యక్రమంలో

## కౌన్సిలర్లకు బంపర్ ఆఫర్..!

### కో ఆప్షన్ గెలిపిస్తే తాయిలాండ్ తీసుకెళ్తా


### పాస్ పోర్ట్ లేకపోతే తత్కాల్ లో తీసుకోండి

**మెదక్ ఏప్రిల్,20(సిరిన్యూస్)**

మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ లకు బి ఆర్ ఎస్ కో ఆప్షన్ అభ్యర్థి, వినూత్నంగా సోషల్ మీడియా వేదికగా బంపర్ ఆఫర్ ప్రకటించారు. మెదక్ మున్సిపల్ లో కో ఆప్షన్ గా గెలిపిస్తే తాయిలాండ్ తీసుకెళ్తా.. మాసాజ్ తో పాటు మాజా చేయిస్తానని ఏకంగా ఒక వీడియోనే విడుదల చేసాడు. పాస్ పోర్ట్ లేకపోతే వెంటనే తత్కాల్ లో నమోదు చేసుకొని సిద్ధంగా ఉండాలని తెలిపాడు.మిగతా అభ్యర్థులు కూడా ఎలాంటి ఆఫర్ ప్రకటిస్తారో వేచి చూడాల్సిందే,ఏది ఏమైన ఈసారి కో ఆప్షన్ ఎన్నికలకు బాగా డిమాండ్ ఉందని గుసగుసలాడుతున్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇందిరమ్మ గృహాలను ప్రారంభించిన

### నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం ఏప్రిల్ 20 (సిరి న్యూస్)**

దళారుల వ్యవస్థ నుంచి రైతులను కాపాడేందుకు కొనుగోలు కేంద్రాలు పనిచేసస్తున్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం మండలంలోని వరిగుంతం సీతారాం తండా సంగాయిపేట రంగంపేట్ పైతర లలో వారిదాన్యం కొనుగోళ్ల కేంద్రాళ్ళను తహసీల్దార్ శ్రీనివాసచారి ఎంపీడీఓ రఫీక్ ఉన్నిసా బేగం ఆయా గ్రామల సర్పంచుల తో కలిసి ప్రారంభిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతుధర ఏ గ్రేడ్ ధర 2389 రూపాయలు బి గ్రేడ్ ధర 2369 రూపాయలు చెల్లించటం జరుగుతుందన్నారు. రైతులందరు కొనుగోళ్లకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత సీజనలో సంచులు లేకుండా కాంటలు లేకుండా హడావుడిగా ప్రారంభించడంతో రైతాంగం ఇబ్బందులపాలయ్యారన్నారు.ఈ సీజన్లో అధికారులందరు సామన్ వ్యయంతో ఉండి రైతులకు ఇబ్బందులు లేకుండా తూకం వేయాలాన్నారు. ఎక్కడైనా అవసరమైతే మాసహకారం తీసుకోవాలన్నారు. సంగాయిపేటలో రైతుసంఘం బిల్డింగ్ మంజూరు చేయించడం జారిగిందన్నారు. అలాగే యమ్ యస్ సుభాష్ రెడ్డి తన నిధుల నుండి 8 లక్షలు మంజూరు చేశారని త్వరగాతినా పనులు పూర్తిచేయాలన్నారు. జోగిపేట మెదక్ రోడ్ విస్తరణకు నిధులు అయ్యాయని టెండర్ ప్రక్రియా కొనసాగుతుందాన్నారు. కొల్చారం మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, మండలబి ఆర్ యస్ పార్టీ యువత అధ్యక్షులు కొనాపూర్ సంతోష్ రావు, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పైతర గ్రామ సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి, పుట్లగల్ల మోహన్, రమావత్మమిలి మోహన్,పుర్ర కాంతమ్మ ప్రభాకర్ అరిగే స్వర్ణలత ఉప సర్పంచ్ సురేష్ విజయ్ కుమార్, దొడ్ల ఆంజనేయులు బి ఆర్ యస్ పార్టీ ముఖ్యనాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, సోసైటీ చైర్మెన్ లు చిన్నారాపు ప్రభాకర్, వెంకట్రామ్ రెడ్డి, మాజీ సర్పంచు లు శ్రీధర్ గౌడ్, మురలిగౌడ్,మల్లేశం, కరెంట్ రాజగౌడ్, మాజీ జడ్ పి టి సి శ్రీనివాస్ రెడ్డి,సోసైటీ సెక్రటరీ లు చిన్నారాపు రాములు, నవీన్ సోసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ ఆగడాలను అరికట్టాలి





- **కో -అప్షన్ సభ్యుల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలి**
- **కో-ఆప్షన్ సభ్యుల దరఖాస్తులు సమర్పించిన బిఆర్ఎస్**
- **మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్**

**మెదక్ ఏప్రిల్,20(సిరిన్యూస్)**


మెదక్ పట్టణంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతినేలా అధికార పార్టీ వ్యవహారిస్తోందని, వారి ఆగడాలను తిప్పి కొట్టాలంటే మెదక్ మున్సిపల్ కో -ఆప్షన్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరెల్ల మల్లికార్జున్ గౌడ్, కొండన్ సురేందర్ గౌడ్ లు ఆరోపించారు. సోమవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో కో- ఆప్షన్ సభ్యుల పదవులకు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ తరపున నలుగురు అభ్యర్థుల దరఖాస్తులు సమర్పించారు.వంజరి జయ రాజ్,మెంగాని విజయలక్ష్మి,నౌషిన్, ఫాజిల్, దరఖాస్తులను మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,సురేందర్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్ల సమక్షంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లికార్జున గౌడ్, సురేందర్ గౌడ్ మాట్లాడుతూ..త్వరలో జరగబోయే మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతు ఉన్న అభ్యర్థులను గెలిపించాలని కౌన్సిలర్లను కోరారు. ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.మెదక్ పట్టణంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతినేలా అధికార పార్టీ వ్యవహరిస్తోందని ఆరోపించారు.బిఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావిస్తారని తెలిపారు. కౌన్సిలర్లకు నిర్మాణాత్మక సూచనలు అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.32 మంది కౌన్సిలర్లు తమ అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ విప్‌కు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై మున్సిపల్ సిడిఎంఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఇటీవల పార్టీ మారిన కౌన్సిలర్లను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కో-కన్వీనర్ గడ్డమీది. కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్ కుమార్, జుబేర్ అహ్మద్, సోహెల్, దీపక్ కుమార్,మాజీ కౌన్సిలర్లు కొట్టాల విశ్వం, మాయ మల్లేశం, విజయలక్ష్మి,నాయకులు సాయి కుమార్, శ్రీను నాయక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- **రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**

**మెదక్ఏప్రిల్,20(సిరిన్యూస్)**





ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులు,సహాయ ఎన్నికల అధికారులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో చేపట్టే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమములో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితాను ఎ, బి, సి, డి కేటగిరీలుగా విభజించి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు ప్రతి ఇంటింటిని సందర్శించి వివరాలు సేకరించాలని తెలిపారు. గ్రామాలలో సెర్ప్ సిబ్బంది, మున్సిపాలిటీలలో మోప్మా సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, సెర్ప్, మోప్మా సిబ్బందితో ఓటరు జాబితాపై ప్రత్యేక సమగ్ర సవరణపై విస్తృత ప్రచారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో మ్యాపింగ్ చేసుకునేలా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ద్వారా నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో స్పష్టమైన జాబితా రూపకల్పన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి జ్ఞాపకాలు.. ఆనంద భాష్పాలు...

- **ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం**
- **35 ఏళ్ల తర్వాత కలసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక**

**గుమ్మడిదల, ఏప్రిల్ 20 (సిరి న్యూస్):**



వారంతా గతంలో కలిసిమెలిసి ఒకే ఊళ్లో ఉంటూ ఒకే బడిలో చదువుకున్నారు. ఆ తర్వాత ఉన్నత విద్యాభ్యాసం కోసం వేరువేరు ప్రాంతాలకు వెళ్లారు కొందరు అప్పుడప్పుడు కలిసిన అందరూ కలిసిన సందర్భాలు లేవు కాగా అందరిలోనూ ఒకటి ఆశ ఎప్పటికైనా అందరం కలుస్తామని ఈ క్రమంలోనే నాటి పూర్వ విద్యార్థులు వారికి చదువు చెప్పిన గురువులు కలుసుకునే అపూర్వ సమ్మేళనం గుమ్మడిదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయుల ఆత్మీయతను పంచుకున్నారు. పాఠశాల విద్య పూర్తి చేసుకుని 35 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గుమ్మడిదల గ్రామానికి చెందిన 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మూడున్నర దశాబ్దాల అనంతరం తోటి మిత్రులంతా ఒకే వేదికపై కలుసుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ప్రస్తుతం తాము ఉన్న స్థితిగతులు, కుటుంబ వివరాలను పరస్పరం పంచుకున్నారు. చాలా రోజుల తర్వాత కలుసుకోవడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా నాటి ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీరాములు, నాగేశ్వరరావు, నరసింహాచారి, రామాచారిని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆశీస్సులు తీసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహాలు జీవితాంతం నిలిచే విలువైన సంపదగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమ్మేళనాలు పరస్పర అనుబంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు. కార్యక్రమం ముగింపులో పూర్వ విద్యార్థులంతా కలిసి విందు భోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు 1989-90 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశ్రమ మూతతో రోడ్డున పడ్డాం

- **న్యాయం కోసం కార్మికుల వేడిక**

**గుమ్మడిదల, ఏప్రిల్ 20( సిరి న్యూస్ ):**



గుమ్మడిదల పారిశ్రామిక వాడలోని బొంతపల్లిలో ఉన్న రంగోలి పరిశ్రమ మూతపడడంతో ఆ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగించిన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కసారిగా పరిశ్రమ మూసివేయడంతో తమ బతుకులు రోడ్డునపడ్డాయని, ఆర్థికంగా కోలుకోలేని పరిస్థితులు ఎదుర్కొన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వివరాల ప్రకారం, గత ఐదు సంవత్సరాల క్రితం పరిశ్రమ మూసివేత సమయంలో వారికి రావలసిన సెటిల్మెంట్ ఇప్పటివరకు పూర్తిగా అందలేదని తెలిపారు. తాజాగా ఆ పరిశ్రమను మరో సంస్థ కొనుగోలు చేసిన నేపథ్యంలో తమకు రావలసిన బకాయిలను చెల్లించడంతో పాటు తమకు మళ్లీ ఉపాధి కల్పించాలని వారు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో బాధిత కార్మికులు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, ఇకపై న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, తమ జీవితం పూర్తిగా ఆ పరిశ్రమపైనే ఆధారపడి ఉండేదని, మూసివేతతో కుటుంబాలు తీవ్ర కష్టాలు ఎదుర్కొన్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి తమకు రావలసిన హక్కులు అందించడంతో పాటు, కొత్తగా ప్రారంభమవుతున్న పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. చైర్మన్ ఈ అంశంపై స్పందిస్తూ కార్మికుల సమస్యలను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.